జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## మహిళల ఆర్థిక స్వావలంబనకు
# ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు

- ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం
- వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు..మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45% రాయితీలిస్తాం...మహిళల గౌరవాన్ని మరింత పెంచుతాం
- మహిళల రక్షణ కోసం శక్తి యాప్ తెచ్చాం
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
- ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికాన్పులైనా ప్రసూతి సెలవులు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మార్కాపురంలో మహిళలతో సీఎం ముఖాముఖి

**మార్కాపురం,మహానాడు:** ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, పెట్టుబడుల్లో ఆడబిడ్డలకు 45 శాతం రాయితీలు కల్పిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తీసుకొచ్చామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.

మహిళలు అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి భార్గవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళలు అడిగిన ప్రశ్నలు, సీఎం చంద్రబాబు చెప్పిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి.

**యాంకర్ ప్రశ్న : లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలన్న మీ విజన్ గురించి వివరించండి.**

**సీఎం సమాధానం:** ముందుగా నా ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 25 ఏళ్ల క్రితం నేను డ్వాక్రా, మెప్మా వ్యవస్థలను ప్రారంభించాను. ఈ రెండూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డాయి. ఈఏడాది డ్వాక్రా, మెప్మా సంఘాలు బ్యాంకుల నుంచి రూ. 35 వేల కోట్ల రుణాలు తీసుకున్నాయి.

ONDC ప్లాట్ ఫాం మీద 4 గిన్నీస్ అవార్డులు వచ్చాయి. 10 రోజుల్లో రూ. 5 కోట్ల టర్నోవర్ చేశారు. అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి.




సరైన ఫ్లాట్ ఫామ్ చూసుకుని మీరు తయారుచేసే వస్తువులను అమ్మగలిగితే మంచి లాభాలు ఆర్జించ వచ్చు. టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించ వచ్చు. ఇక్కడ సెల్ ఫోన్లు లేని ఆడబిడ్డలు లేరు.

**యాంకర్ ప్రశ్న: మిమ్మల్ని జీవితంలో ప్రభావితం చేసిన మహిళలు ఎవరు?**

**సీఎం సమాధానం:** మహిళలు స్ఫూర్తి ప్రదాతలు . మొదట్లో నా భార్యకు వ్యాపారం చేయడం తెలీదు. పైగా ఆవిడ ఎన్టీఆర్ కుమార్తె కావడంతో తనకు ఆ అవసరం కూడా రాలేదు. నేను 1994లో కుటుంబం కోసం చిన్న బిజినెస్ మొదలుపెట్టాను. రాజకీయాల్లో బిజీ అవుతుండటంతో నా భార్యను వ్యాపారం చూసుకో మంటే తను మొదట్లో తిరస్కరించింది.

తర్వాత ఒప్పుకుంది. సాధారణ మహిళ హెరిటేజ్ వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు లోకేష్‌ను చదివించింది. అక్కడితో ఆగలేదు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నేను ఆమె అంతలా అవుతుందని నేను ఊహించలేదు. నా అవసరాలకు డబ్బు ఇచ్చే స్థాయికి ఎదిగిన నా భార్య భువనేశ్వరిని

మిగతా.. 9లో

## వివేకా హత్య కేసులో
# విషాద మరణాలు!

- పైలోకాలకు పయనమవుతున్న సాక్షులు
- పులివెందులలో ఏం జరుగుతోంది?
- కూటమి సర్కారులోనో కుట్రను ఛేదించరేం?
- వివేకా హత్య కేసులో సీరియల్ గా సాక్ష్యుల మిస్టరీ మరణాలు





(అన్వేష్)

పులివెందులలో ఏం జరుగుతోంది? మాకు తెలియాలి!.. ఇదీ ఏపీ ప్రజలు, ప్రధానంగా వైఎస్ కుటుంబాన్ని అమితంగా ఆరాధించే వారి ప్రశ్న. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులు ఒక్కొక్కరు ఒక్కోవిధంగా చనిపోతున్నారు? అవి సహజ మరణాలా? అసహజ మరణాలా? గొడ్డలిపోటుతో నరికేసిన మృత దేహానికి కుట్లేసిన డాక్టరు మాయ్య బాల్చీ తన్నేశారు. పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిన వాచ్‌మెన్ లేటెస్టుగా పైకెళ్లిపోయారు. కుట్లు వేసిన డాక్టరుకు సహాయం చేసిన తమ్ములుం గారూ వెళ్లిపోయారు. ఎందుకిలా? ఏమిటిలా? ఎన్నాళ్లిలా? కూటమి సర్కారులోనూ వివేకా హత్య కుట్రను ఛేదించలేరా? తెలుగు టీవీ సీరియళ్లు కూడా సిగ్గుపడేలా సాగుతున్న వివేకా హంతకుల కేసును ఎప్పుడు తేలుస్తారు?.. ఇదీ ఇప్పుడు ఏపీలో హాట్ టాపిక్.

చిన్నాయన్ను ఎవరు చంపారో పైనున్న దేవుడికి తెలుసు అంటాడు జగన్. సాక్షులు మాత్రం ఒక్కొక్కరు పైనున్న దేవుడి దగ్గరికి వెళుతున్నారు. బహుశా దేవుడికి తెలియజెప్పడానికి వెళుతున్నట్లున్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షుల అనుమానాస్పద మరణాలు కలకలం రేపుతున్నాయి. ఈ కేసులో కీలక సాక్షులు వరుసగా మరణిస్తుండటంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కీలక సాక్షుల మరణాలు**

కె. శ్రీనివాసరెడ్డి (02.09.2019): ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న కె. శ్రీనివాసరెడ్డి అనుమానాస్పద స్థితిలో మరణించారు.

**జగన్ నింపిన విషానికి విరుగుడు ఏది?**

7లో

## మహిళా సంఘాలకు
# రైస్ మిల్లులు... గోదాములు

- గురుకులాలకు మహిళా సంఘాల నుంచి పౌష్టికాహారం సరఫరా
- కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మహిళా సంఘాలను తీర్చిదిద్దుతాం..
- మహిళా సంఘాల బలోపేతంతోనే 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకుంటా...
- పంట ఎండినా.. ప్రమాదాలు జరిగినా పైశాచిక ఆనందం పొందుతున్న బీఆర్ఎస్ నేతలు
- ఇందిరా మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇందిరా మహిళా శక్తి పాలసీ ఆవిష్కరణ

**హైదరాబాద్:** రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను రాష్ట్రప్రభుత్వం, తాను తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఐకేపీ కేంద్రాల్లో మహిళా సంఘాల కొనుగోలు చేసే వడ్లను ఆ గోదాముల్లో నిల్వ చేయడంతో పాటు మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పచెబుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసకుంటున్న కొందరు మిల్లర్లు పందికొక్కుల్లా వాటిని కాజేస్తున్నారని, వాటిని తిరిగి ఇవ్వడం

మిగతా.. 2లో






## కర్ణాటకకు బెంగళూరు... తెలంగాణకు హైదరాబాద్ ఎంతో...
# ఆంధ్రాకు చంద్రబాబు అంత!

- యువగళం పాదయాత్రతో చాలా నేర్చుకున్నా
- విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం
- ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం
- వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు, చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేం
- ఇండియా టుడే కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్

**న్యూఢిల్లీ:** కర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు అడ్వాంటేజ్ అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో ఇండియా టుడే గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్ లో మంత్రి పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిపూర్ణత సాధించాను. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నా బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తున్నాను. స్టాన్ ఫోర్ట్ ఎంబీయే బిజినెస్ కు మంచిది. రాజకీయాలకు పాదయాత్ర చాలా ముఖ్యం. పాదయాత్ర రాజకీయాల్లో ఎంబీయే వంటిది. పాదయాత్ర ద్వారా సమస్యలను మరింత బాగా అర్థంచేసుకోగలగుతున్నాను.

మిగతా.. 2లో






# రేవంత్.. అప్పుందని తెలియదా?

- తెలంగాణలో పది జాతీయ రహదారులు ప్రారంభానికి సిద్ధం
- సోనియా, రాహుల్, రేవంత్ ఇచ్చిన హామీలతో తమకు సంబంధం ఏమిటి?
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని ఇప్పటికే రూ. 6,280కోట్లు ఖర్చు చేశామని, ఉత్తర ప్రాంత రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ. 18,772 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం భూములు అందజేస్తే మిగిలిన నిర్మాణాలు కూడా త్వరగా నిర్మాణాలు పూర్తి అవుతాయన్నారు. భూముల అందజేతలోనే జాప్యం జరుగుతుందని వివరించారు. శనివారం బీజేపీ నగర కార్యాలయంలో మీడియా సమావేశంలో జాతీయ

మిగతా.. 2లో








## పవన్.. కేశినాయన
# కష్టాలు తెలుసా?

- కేశినాయన ఆశ్రమనానికి అటవీశాఖ అడ్డంకులు
- సనాతన ధర్మపరిరక్షకుల పార్టీ ఎక్కడ?
- భక్తుల గోస పట్టేదెవరికి?

జ్యోతి క్షేత్రంలో కాశినాయన ఆశ్రమ వసతి గృహాలను పడగొడుతున్న ఫారెస్ట్ అధికారులు పడగొట్టండి సార్ పడగొట్టండి.

చివరి రోజుల్లో కన్న బిడ్డలు కూడు పెట్టకపోతే ఆసరా ఇవ్వడానికి కాశినాయన ఉన్నాడనే ముసలోళ్ల నమ్మకాన్ని పడగొట్టండి.

ఆకలంటూ వెళ్లినవాడికి లేదనకుండా కుడుపునింపుతున్న దాతృత్వాన్ని పడగొట్టండి. ఎంత మంది వచ్చారు ఎన్నాళ్లుంటారు మీ కులమేంటి గోత్రమేంటి మతమేంటి ప్రాంతమేంటి అనే పట్టింపు లేకుండా జరిగే నిత్యాన్నదానాన్ని పడగొట్టండి.

అదేంటి ఆశ్రమం పేరిట అడవిని ఆక్రమిస్తే ఎలా..? అదసలే టైగర్ జోన్ అంటారేమో..!

మిగతా.. 2లో



07

వివేకా హత్య కేసులో సాక్షుల మరణం అనుమానాస్పదం



03

త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు



03

ఎన్ని కాన్పులకైనా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, మార్చి 2025 ||




## పవన్.. కేశినాయన

# కష్టాలు తెలుసా?

మొదటి పేజీ తరువాయి..

ఎక్కడ లేదు అడవి..! ఎక్కడ లేదు రిజర్వ్ ఫారెస్ట్?

శ్రీశైలం ఇండేది నల్లమల నడి మధ్యన కాదా? ఇంకా చెప్పాలంటే ఎన్ఎస్టీఆర్ టైగర్ జోన్ హార్ట్ మధ్యలో కొన్ని వేల ఎకరాల్లో ఉంది. అది కాదా ఉల్లంఘన?



కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఏమైనా రెవెన్యూ భూముల్లో కొలువై ఉన్నాడా ? తిరుమల ఒక బయో స్ఫియర్ రిజర్వ్. ఎంత అడవి ఆక్రమణ జరిగి ఉండొచ్చు. అది కాదా ఉల్లంఘన?

ఏటా కొన్ని లక్షలాది మంది నలభై ఒక్క రోజుల మండల దీక్ష చేసే అయ్యప్ప స్వామి గుడి ఉండే శబరిమల పెరియార్ టైగర్ రిజర్వ్ లో లేదా? అది కాదా అతిక్రమణ?

ఆది యోగి పేరుతో కోయంబత్తూరు దగ్గర ఎలిఫెంట్ కేరిడార్ ను కుదిస్తూ సద్గురు అనే ఒక వ్యక్తి వందల ఎకరాల్లో ఆశ్రమం కట్టాడు. సామాన్యుడు మొదలు దేశ ప్రధాన మంత్రి దాకా అందరూ అక్కడికి వెళ్లి హాజరు వేయించుకుని వస్తుంటారు. దాన్నేమంటారు?

అంతెందుకు.. మన పల్లెల్లో దారికి అటు ఇటు ఉండే చిన్న చిన్న రెవెన్యూ కొండల మీద ఏసుప్రభు శిలువలు లేస్తాయి. చూస్తూ చూస్తుండగానే శిలువలు చర్చిలుగా మారతాయి. చర్చిలు సువార్త స్వస్థత మహా సభలుగా పరిణామం చెందుతాయి.

పోరుమామిళ్ల నుంచి జ్యోతి(కాశినాయన ఆశ్రమం) వెళ్లే ఆర్టీసీ బస్సులను అడవిలోకి అడుగుపెట్టనివ్వకుండా.. చివరి పల్లె అయిన వరికుంట్ల దగ్గరే ఆపి అటునుంచి అటే వెనక్కి పంపిస్తున్నారు. సామాన్య ప్రయాణీకులు, భక్తులు అక్కడినుంచి ఆటోలు తీసుకుని జ్యోతి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడి పరిస్థితి అంత దారుణంగా ఉంది.

అడవి మధ్యలోనున్న గుడుల్లో అక్కడెక్కడా లేని నిబంధనలు, కఠిన చర్యలు నల్లమల టైగర్ జోన్ దక్షిణపు అంచున, తూర్పు కొసన కాశినాయన మీద మాత్రమే ఎందుకు?

తిరుమల, శ్రీశైలం నుంచి వచ్చే ఆదాయమెంత? ప్రభుత్వాలకు జరిగే రాజకీయ లబ్ధి ఎంత?

ఆ దేవుళ్లకున్న సెలబ్రిటీ స్టేటస్ కాశినాయనకు లేదు కదా అంటే.. భక్తి వ్యాపారమైంది అనుకుని నోరుమూసుకోవడం తప్ప, సామాన్యుడు నోరు తెరవలేని పరిస్థితి.

నిత్యాన్నదానం పేరిట వచ్చిన భక్తుల్ని చందాలు, విరాళాల పేరిట దోచుకుతింటున్నారా? లేదే! రైతులకై రైతులే స్వచ్ఛందంగా నడుపుకునే ఆశ్రమమది. మరీ ఇబ్బందిగా ఉంటే ఆశ్రమ నిర్వాహకులు ఊరూరు తిరిగి స్వచ్ఛందంగా ధాన్యం సేకరించి మరీ అన్న సత్రం నిర్వహిస్తుంటారు.

### అడవి గొప్పదే

సృష్టిలో ప్రతి జీవీ ప్రత్యేకమైనదే. మనిషిగా వన్యప్రాణులకు మన మివ్వాల్సిన సమతుల్యత, రక్షణ ఖచ్చితంగా ఇవ్వాలి. తప్పు లేదు. కానీ ఎక్కడా లేనట్టు, ఇక్కడే ఎందుకింత నిర్బంద చర్యలు?

నిజంగా ఫారెస్ట్ అధికారులు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించదలచుకుంటే కులానికో వసతి గృహం గోత్రానికో అన్నసత్రం అంటూ పరిధికి మించిన కట్టడాలను కూల్చివేసి, కొత్తవి కట్టకుండా నిత్యాన్నదాన సత్రాన్ని, ఆశ్రమాన్ని, కాశినాయన గుడిని నడిపించుకునేలా ఒక పరిధిని నిర్ణయించి మధ్యే మార్గంగా చూసుకోవడం ఉత్తమం.

దేశం మొత్తం సనాతన ధర్మ స్థాపనకు పూనుకున్న కాషాయ పార్టీ, ఆధ్యాత్మిక యాత్రల పేరతో సనాతన ధర్మోద్ధారణకు కంకణం కట్టిన పార్టీలకు ఈ చర్యలు కనపడకపోవడం శోచనీయం.

అటవీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ఉండటం, హిందువుల మనోభావాలు అస్సలు దెబ్బతినకపోవడం, ఈ వార్త అసలు బయటికి రాకపోవడం మరింత ఆశ్చర్యకరం.

# రేవంత్.. అప్పుందని తెలియదా?

మొదటి పేజీ తరువాయి..

రహదారులు, కనెక్టివిటీలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు అందజేశారు.

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పనులు 95 శాతం పూర్తి అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ పోజిషన్ ద్వారా అందించాల్సిన భూమిని అందించకపోవడంతోనే నిర్మాణంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, మరోమారు సీఎంకు లేఖ రాస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో పది జాతీయ రహదారులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభానికి రానున్నారని చెప్పారు. అంతేగాక మరిన్ని రహదారులు, కనెక్టివిటీ దారులపై ఆయనకు వివరించానని, కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఎన్ హెచ్ 44, 167, 202, 565, 65, 365ఎ, 61 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చుట్టు ప్రాంతాలను ఇతర రాష్ట్రాలతో కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే పనులు చేపట్టామని దాదాపు పనులు పూర్తి కావచ్చయన్నారు. ఆయా చోట్ల రాష్ట్ర ప్రభుత్వం భూములు అందించకపోవడంతో ఆలస్యం జరుగుతుందన్నారు. ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరులేన్ల విస్తరణ రూ. 300 కోట్లతో పూర్తయిందన్నారు. నగరం నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రజలకు సిగ్నల్స్ ఫ్రీ గా ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అంబర్ పేట్ ఫ్లై ఓవర్ కింద రోడ్డు నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ ద్వారా భూమిని అప్పగిస్తే ఈ పనులు మొదలు పెడతామన్నారు.

మహబూబ్ నగర్- జడ్చర్ల, మిర్యాలగుడ, నకిరేకల్-నాగార్జున సాగర్, హైదరాబాద్ - పూణే, కోదాడ-ఖమ్మం, నిర్మల్ ఖానాపూర్, మంచిర్యాల - రేపల్లెవాడ, మహబూబ్ నగర్-చించోలి, మహబూబ్ నగర్ -కల్వకుర్తి లాంటి అనేక జాతీయ రహదారి పనులు పూర్తి కావచ్చాయని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తాము ఎలా నెరవేరుస్తామని, ఇంటింటికి స్వదస్తూరితో పోస్టులు పంపి మరీ ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలను నిసిగ్గుగా మోసం చేసే విధానాలకు తెరదీస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు.

కేంద్రం ఇచ్చిన హామీలు, ప్రాజెక్టులు వందకు వంద శాతం పూర్తి చేస్తుందని అందులో ఏవైనా అనుమానాలు ఉంటే అడగాలని అన్నారు. అంతేగాని సోనియా, రాహుల్, రేవంత్ ఇచ్చిన హామీలతో తమకు సంబంధం ఏమిటని నిలదీశారు. కోచ్ ఫ్యాక్టరీపై అసత్యాలు, అప్పులపై ఏడుపులు, హామీలపై దాటవేత ధోరణి, భాషపై అబద్ధాలు ఇదే ఈ పార్టీల, వ్యక్తుల అసలైన విధానమని కిషన్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణకు ఉన్న అప్పులను చూసి తనకు తిండి కూడా ఒంటబట్టడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్న మాటలపై కిషన్ రెడ్డి కౌంటర్ అటాక్ చేశారు. తెలంగాణకు బీఆర్ఎస్ హయాంలోనే రూ. 7.50 లక్షల కోట్ల అప్పు ఉందని పలు సందర్భాలలో స్వయానా సీఎం రేవంత్ రెడ్డియే తెలిపారని, ఇప్పుడేమో తనకు అప్పు ఇంతగా ఉందని తెలియదని అనడం ఏంటని నిలదీశారు.

కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, ప్రకటించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రాజెక్టులు వారే నిర్వహించాలని కూడా తెలియదా? అని నిలదీశారు. శనివారం బీజేపీ నగర కార్యాలయంలో మీడియా సమావేశం కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ విధానాలపై విరుచుకుపడ్డారు.

### ఒక్క ఎంపీ సీటు తగ్గదు

తెలంగాణ ప్రయోజనాల గురించి చేతులెత్తేసిన సీఎం తమకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత తమదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గానీ, దక్షిణ భారతదేశంలో గానీ ఒక్క సీటు కూడా తగ్గదని అన్నారు. తెలంగాణలో ఓట్లు తగ్గినా, జనాభా తగ్గినా పార్లమెంట్ సీట్లు తగ్గబోవని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయానా ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారని అన్నారు.

దక్షిణ భారతదేశంలో సీట్లు తగ్గే అంశంపై స్టాలిన్, రేవంత్ రెడ్డిలు మాట్లాడుతున్నవన్నీ బోగస్ మాటలేనని అన్నారు. జనాభా సేకరణ, రీ ఆర్గనైజేషన్ కమిటీ ఏర్పాటు, అనంతరం గైడ్ లైన్స్ విడుదలవుతాయన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు రానుండడంతో చెప్పుకోవడానికి ఏమీ లేదనందున తమిళనాడును దోచుకున్న స్టాలిన్ కుటుంబం ఓట్ల కోసం అసత్య వాదనలను తెరపైకి తెస్తుందని మండిపడ్డారు.

నాలుగున్నరేళ్లలో ఏం చేశారో చెప్పుకోవాల్సింది పోయి, హిందీ భాషకు రంగులు వేయాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమిళభాషకు పెద్ద పీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమిళ కాశీ, గుజరాత్, తెలుగు తమిళ సంఘాన్ని ఏర్పాటు చేశారని, తమిళభాషపై అనేక రీసెర్చ్ లు జరుగుతున్నాయని అన్నారు. నూతన ఎడ్యుకేషన్ పాలసీలో మాతృభాషకు ప్రాధాన్యం ఇచ్చే చర్యలు చేపట్టిన తొలి ప్రభుత్వం, 76 ఏళ్ల తరువాత నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం మోదీ ప్రభుత్వమేనన్నారు. హిందీ నేర్చుకోవాలని ఏ ఒక్కరినీ బలవంత పెట్టలేదని అన్నారు.

### త్రిభాష సిద్ధాంతం కొత్తది కాదు

త్రిభాష సిద్ధాంతం కొత్తది కాదని, కాంగ్రెస్ ఉన్నప్పటి నుంచే కొనసాగుతుందని అన్నారు. ఇంత అధ్వాన్నంగా దివాళా కోరు రాజకీయాలు చేయడం దేశానికి, ప్రజలకు ఏ మాత్రం మేలు చేయదని విమర్శించారు. 'అడిగే వాడికి చెప్పేవాడు లోకువ' అన్నట్లుగా ఈ పార్టీలు, వ్యక్తుల విధానాలు ఉన్నాయని మండిపడ్డారు.

తొలి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించే సమయంలో ఒక్కరోజు ముందు రాత్రికి సమాచారం అందజేస్తే ఎలా ఆ సమావేశానికి హాజరవుతామని ప్రశ్నించారు. ఎంపీలంతా వారి వారి నియోజకవర్గాల్లో అప్పటికే పలు కార్యక్రమాలకు పూర్తి సన్నద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఎంపీల సమావేశానికి హాజరు కాలేదన్నారు. అదే అంశాన్ని తాను ప్రకటన ద్వారా ప్రభుత్వానికి తెలియజేశానని అన్నారు.

### రెండు ఎన్నికల్లో సత్తా చాటారు

ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వారు పూర్తి చేయకుండా తమను పూర్తి చేయమంటే ఎలాగని నిలదీశారు. హామీలను నెరవేర్చడంపై ఇంతవరకూ అతీగతీ లేదన్నారు. ఇందులో న్యాయం ఎక్కడుందో? చెప్పాలని అన్నారు. తామిచ్చిన హామీలు పూర్తి చేయకుంటే అడగాలని అన్నారు. పసుపుబోర్డు హామీ ఇచ్చామని పూర్తి చేశామని అన్నారు. సోనియా, రాహుల్, తన సంతకాలతో ఇంటింటికి హామీల పత్రాలను పంపిణీ చేశారని ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఈ ప్రభుత్వం నిసిగ్గుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు ప్రజల సత్తా ఏమిటో రుచి చూపించారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీకి కొంతభూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సి ఉందని, పనులు చకచకా జరుగుతున్నాయని అన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రొడక్షన్ ప్రారంభిస్తామన్నారు.

మంత్రులు వస్తానంటే 'వందేభారత్' రైలులో తీసుకువెళతానని, ఒపిక లేకుంటే తన సోషల్ ఖాతానైనా సందర్శిస్తే పనులు జరుగుతున్న తీరు దర్శనం ఇస్తుందని, చిత్రాలు కనిపిస్తాయని అన్నారు. ఇంకా దిగజారుడు మాటలు మాట్లాడితే ప్రజల ముందు మరింత దిగజారుతారని ఎద్దేవా చేశారు.

### ఎంఎంటీఎస్ పై చేతులెత్తేశారు

రిజినల్ రింగ్ రోడ్డుకు కూడా కేవలం రూ. 100 కోట్లు మాత్రమే డిపాజిట్ చేశారని, తమ ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చేతులెత్తేశారని, అయినా పనులు ఆగవద్దని తాను కేంద్రాన్ని కోరానని చెప్పారు. తానింతవరకూ ఈ విషయం బయట పెట్టలేదన్నారు. ఇప్పుడు సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నానని అన్నారు.

ఎంఎంటిఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1200 కోట్లు కేటాయించలేక రెండేళ్లు ప్రాజెక్టు మూలన పడితే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టు ప్రారంభించేలా చొరవ తీసుకున్నానని చెప్పారు. ఈ రోజు వరకు కూడా ఆ నిధులు అందలేదని చెప్పారు.

తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా తాము ఏ మాత్రం వెనక్కు జరగబోమన్నది ఈ విషయాలతో ఋజువవుతుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కర్ణాటకకు బెంగళూరు... తెలంగాణకు హైదరాబాద్ ఎంతో...

# ఆంధ్రాకు చంద్రబాబు అంత!

మొదటి పేజీ తరువాయి..

నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలతో మమేకం అవుతున్నాను.

### విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం. ఇందులో మరో ఆలోచనకు తావులేదు. వైటూకే విప్లవంలో హైదరాబాద్, దేశం లబ్ధి పొందింది. ఇప్పుడు ఏపీ వంతు. నైపుణ్యం గలిగిన మానవ వనరులు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకువెళ్తున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ లో మార్పులు తీసుకువస్తున్నాం. వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచన పాదయాత్రలో వచ్చింది.



ఈ నెలాఖరునాటికి 350 సేవలను మనమిత్ర ద్వారా ప్రజలకు అందించ నున్నాం. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు, ల్యాండ్ రికార్డులను సులభంగా వాట్సాప్ సేవలో పొందవచ్చు. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్‌లో మరిన్ని సేవలను ప్రజలక అందు బాటులోకి తీసుకువస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలి.

### ఏపీకి చంద్రబాబు అడ్వాంటేజ్

కర్టాటకకు బెంగళూరు, తమిళనాడు చెన్నై, తెలంగాణకు హైదరా బాద్ సిటీలు ఉన్నాయి. కానీ, ఏపీకి మాత్రం చంద్రబాబునాయుడు ఉన్నారు. ఆయనే మాకు అడ్వాంటేజ్. ఈ శుక్రవారం టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. నైపుణ్యగణన కంటే కుల గణన చాలా సులభం. రాష్ట్రంలో నైపుణ్య గణనను ఛాలెంజ్‌గా తీసుకుని పని చేస్తున్నాం.

### ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం

త్రిభాషా విధానంతో మాతృభాషకు అన్యాయం జరుగుతుందని భావించడం లేదు. భారతదేశంలోని భాషా వైవిధ్యమే దానిని అడ్డుకుంటుంది. ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం. స్థానిక భాష తెలుగు. మాతృభాషల బలోపేతానికి ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. హిందీని బలవంతంగా రుద్దుతారని భావించడం లేదు. నర్సులు, హోంకేర్ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. కాబట్టి ఆ భాషలను సైతం నేర్చుకోవాలి. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం. ఎన్డీయేకు మేం బేషరతుగా మద్దతు ఇస్తున్నాం.

### వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు. వైసీపీ హయాంలో నిరసన తెలిపేందుకు కూడా అవకాశం లేదు. మా ఇంటికి తాళ్లు కట్టారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్తున్నారు. నేడు డిప్యూటీ సీఎం కంటే జగన్ కు భద్రత ఎక్కువ. వైసీపీ పాలనలో మద్యంలో అవినీతి, ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది. సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోంది.

### జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు

1990ల్లో అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరిగేవి. నేడు అలాంటి చర్చలు లేకపోవడం బాధాకరం. జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలి. చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వలేం. మేం చట్టాలను గౌరవిస్తాం. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను ఎలా ఉల్లంఘిస్తాం?

### మంగళగిరిలో భారీ మెజార్టీతో గెలుపొందా...

1985 నుంచి తెలుగుదేశం పార్టీ గెలుపొందని మంగళగిరి నుంచి పోటీచేసి 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూశాను. 2024 ఎన్నికల్లో పోరాడి 91వేల భారీ మెజార్టీతో గెలిచాను. ఏపీలో ఇది మూడో అత్యధిక మెజార్టీ. కష్టమైన హెచ్ ఆర్డీ శాఖను ఎంచుకున్నానన్నారు. తన భార్య బ్రాహ్మణి తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని, మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ... ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు.

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు... గోదాములు

మొదటి పేజీ తరువాయి..

లేదని, లెక్కలు చెప్పడం లేదని సీఎం విమర్శించారు.

ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణం మహిళా సంఘాలు చేపట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతో పాటు రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణాలకు అవసరమైన రుణాలు ఇప్పిస్తుందని సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తమపై కాళ్ల నిలబడినప్పుడే తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని సీఎం అన్నారు.

రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సెర్ప్ సీఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### తొలగిన చంద్ర గ్రహణం.. సంఘాలకు వెలుగు..

తెలంగాణలో మహిళా సంఘాలకు, ఆడ బిడ్డలకు చంద్ర గ్రహణం తొలగిందని, స్వయం సహాయక సంఘాల మహిళలు మండల కేంద్రాలకు వెళ్లే అవకాశం లేకుండా నాడు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఆడ బిడ్డలు నిర్ణయం తీసుకొని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆశీర్వదించడంతో 15 నెలల క్రితం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం అన్నారు.

ఇప్పుడు ఆడబిడ్డలు తలెత్తుకొని వెలుగు, స్వేచ్ఛను చూస్తున్నారన్నారు. పదేళ్ల నాటి పాలనను ఏడాది తమ పాలనను మహిళలు స్వయంగా చూస్తున్నారని సీఎం తెలిపారు. మంత్రులు, అధికారులను సమన్వయం చేసి సంఘాలను బలోపేతం చేయాలని తాము నిర్ణయించామని, సంఘాలు బలోపేతమైనప్పుడే తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### సోలార్ విద్యుత్ ఒప్పందాలు.. ఆర్టీసీ బస్సులు

ఐకేపీ సెంటర్లు నిర్వహించే మహిళలకు గతంలో డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియదని, తాము వెంటనే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను సంఘాలకే అప్పగించామని, గతంలో జత బట్టలు కుడితే రూ.25 ఇస్తే తాము దానిని రూ.75కు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి సమావేశాలకు భవనాలు ఉండాలని నిర్ణయించి ప్రతి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంఘం భవనానికి అనుమతించి ప్రతి భవనానికి రూ.25 కోట్లు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు.

అదానీ, అంబానీలు మాత్రమే నిర్వహించే సోలార్ విద్యుత్ ప్లాంట్లను




మహిళా సంఘాల చెంతకు చేర్చామని సీఎం అన్నారు. మహిళా సంఘాలు 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్వహించి విద్యుత్ శాఖకు అమ్మేలా చేశామన్నారు. సోలార్ విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నామంటే అందుకు తమకు ఆడ బిడ్డలపై తమకు ఉన్న నమ్మకమే కారణమన్నారు.

కేసీఆర్ బంధువులు, పెట్టుబడిదారులకే పరిమితమైన ఆర్టీసీ బస్సుల లీజులను మా బంధువులుగా భావించే సంఘాల్లోని మహిళలకు తాము అప్పగించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

మహిళా సంఘాలు ఆర్టీసీకి 1000 బస్సులు లీజుకు ఇస్తున్నాయని, ఇవ్వాళే 150 ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీకి సంఘాలు అందజేశాయని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌తో మహిళా సంఘాలు పోటీపడేలా హైటెక్ సిటీ పక్కన ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థల పక్కన మహిళా సంఘాలకు 150 షాపులు కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అక్కడ సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయిస్తూ కార్పొరేట్ సంస్థలతో పోటీపడాలని, తాము అన్ని విధాలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి అభయమిచ్చారు.

రానున్న రోజుల్లో మహిళా సంఘాలు ఉత్పత్తులకు పన్నుల మినహాయింపుతో పాటు ముడి సరకు కొనుగోలుకు అవసరమైన రుణాలు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ తొలి అయిదేళ్లు తన మంత్రివర్గంలో మహిళలను తీసుకోలేదని, ఈ రోజు మంత్రులుగా ఉన్న కొండా సురేఖ, సీతక్క మహిళల తరపున నిలబడి కొట్లాడుతున్నారని, మహిళాల పక్షాన మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### రేవంతన్నగా బాధ్యత తీసుకుంటున్న....

మహిళలు పరిపాలనలో భాగస్వాములు కావాలని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకువచ్చారని, మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని సోనియా గాంధీ మహిళా రిజర్వేషన్లకు ఆమోదం తెలిపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంఘాల్లోని మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే వారికి సీట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఆడబిడ్డల సంక్షేమమే ఎజెండాగా మొదటి సంవత్సరంలోనే రూ.21 వేల కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇచ్చి మహిళలు తలెత్తుకునేలా చేశామని సీఎం తెలిపారు. ప్రస్తుతం మహిళా సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని, వారి సంఖ్యను కోటికి పెంచేందుకు వీలుగా సంఘాల్లో చేరే మహిళల వయస్సును 18 నుంచి 15 ఏళ్లకు తగ్గించడంతో పాటు 60 ఏళ్లకుపైన ఉన్నవారిని తీసుకుంటామని సీఎం వెల్లడించారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సీఎం స్పష్టం చేశారు. మొదటి తరం ఇందిరమ్మను అమ్మ అని పిలిచారని, రెండో తరం ఎన్టీఆర్‌ను అన్నను చేశారని.. ఇప్పుడు రేవంతన్నగా మీరంతా తనను పిలుస్తున్నారని సీఎం అన్నారు. తనను కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారని, అన్న అంటే ఆ కుటుంబాల బాధ్యతను తీసుకోవడమేనని సీఎం భావోద్వేగంతో అన్నారు.

ఇది పేగు బంధానికి అతీతమైందని, ఆడ బిడ్డల ఆశీర్వాదంతోనే తాను ఈ రోజు మీ ముందు నిలబడగలిగానని, ఈరోజు తానుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబడి మాట్లాడుతున్నానంటే అందుకు ఆడబిడ్డల ఆశీర్వాదమే కారణమని సీఎం అన్నారు. ఇందిరమ్మ శక్తి... ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకొని కోటి మందిని అభివృద్ధిని పథంలోకి తీసుకెళతానని సీఎం తెలిపారు.

### పైశాచిక ఆనందం ఎందుకు?

ఎస్సెల్బీసీ టన్నెల్ కూలినా, రోడ్డుపై ప్రమాదం జరిగి మనుషులు చనిపోయినా.. ఎండలతో పంటలు ఎండినా బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని. సంబురాలు చేసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వారికి పది నెలల పాలనపై ఏడుపు ఎందుకని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పదేళ్లు పాలనలో ఉన్న వారు తమ అనుభవాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని, సూచనలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

పైశాచిక ఆనందం ఉన్నోళ్లు బాగుపడిన చరిత్ర ఎక్కడా లేదని, ఏడుపులు ఆపి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కుల గణనలో పాల్గొనాలని సూచించారు. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేసే దాకా తమ ప్రభుత్వం విశ్రమించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సభ అనంతరం రూ.22, 793 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును, బీమా, ప్రమాద బీమా పథకాలకు సంబంధించిన రూ.44.80 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు అందజేశారు.

పాటల రచయిత చరణ్ కౌశిక్, గాయని మధుప్రియ తదితరులను ముఖ్యమంత్రి సత్కరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్స్ కు వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పాలసీని ఆవిష్కరించారు. ఇందిరా మహిళా శక్తి సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులు, వాటి మార్కెటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ఉద్యమకారిణి, మహిళా జర్నలిస్ట్ జలజ, తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల రచించిన పాటలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో విషాద మరణాలు!

మొదటి పేజీ తరువాయి..

**గంగాధర్‌రెడ్డి (09.06.2022):** గంగాధర్‌రెడ్డి కూడా అనుమానాస్పద స్థితిలో మరణించారు.

**డాక్టర్ ఈసీ గంగిరెడ్డి:** వివేకాకు కుట్లు వేసిన భారతిరెడ్డి తండ్రి డాక్టర్ ఈసీ గంగిరెడ్డి అనుమానాస్పద స్థితిలో మరణించారు.



**వైఎస్ అభిషేక్ రెడ్డి:** కుట్లు వేయటానికి సహకరించిన జగన్ రెడ్డి తమ్ముడు వైఎస్ అభిషేక్ రెడ్డి చిన్న వయసులోనే అనుమానాస్పద స్థితిలో మరణించారు.

**రంగన్న:** వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్న కూడా అనుమానాస్పదంగా కడప రింస్‌లో అనారోగ్యంతో మరణించారు.

ఈ వరుస మరణాలు ప్రజల్లో భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఈ కేసులో సాక్షులకు రక్షణ కల్పించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
03
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, మార్చి 2025



## అదానీ, అంబానీలతో వ్యాపారంలో మహిళలు పోటీపడేలా కార్యాచరణ

- ఆడబిడ్డలను వంటింటి కుందేళ్లు కాదు
- వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకోవడం తెలంగాణకు గొప్ప కీర్తి.అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలతో ఈ యూనివర్సిటీ పోటీ పడాలి. అన్ని రంగాల్లో మహిళా యూనివర్సిటీ విద్యార్థులు రాణించి రాజీవ్ గాంధీ కలల్నినిజం చేయాలి. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుంది.

అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నా.

మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలబడుతున్నారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం





ఇక్కడి విద్యార్థుల అదృష్టం. మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నా. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించాం. ఆడబిడ్డలను వంటింటి కుందేళ్లు కాదు.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారని ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోంది. అదానీ, అంబానీలతో వ్యాపారంలో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నాం. రెండున్నరేళ్లలో యూనివర్సిటీలో నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా. నిధులకు ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత నాది. చదువుల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాల్సిన బాధ్యత మీది.



## త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు

**- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్, మహానాడు:
రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసేలా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. అర్హులను ఎంపిక చేసింది.

తొలి విడతలో ఇప్పటికే 72,045 మంది లబ్ధిదా రులకు అధికారులు ఇళ్లను మంజూరు చేశారు. ప్రస్తుతం అర్హుల లిస్టు ప్రకటించిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాల్లో అర్హుల ఎంపికపై అధికారులు దృష్టి సారించారు. తొలి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరి చేసేలా అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.

తాజాగా.. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరిపై కీలక విషయాన్ని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త అందించారు. మరోవారం రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు.

అర్హులైనవారిని ఎంపిక చేసి, పనులు మొదలు పెడతామని అన్నారు. జాబితాలో పేర్లు రానివారికి ఆందోళన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. మరో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైనా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కీలక విషయాన్ని చెప్పారు. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో ఇంది రమ్మ రాజ్యం తెచ్చుకొని సరిగ్గా 15నెలలు అవుతుంది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## మహిళాసాధికారతకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

- మహిళలే కేంద్రంగా నాటి పథకాల అమలు
- మహిళల భాగస్వామ్యంతోనే తెలంగాణ ప్రగతి
- అదే స్ఫూర్తిని కొనసాగించాలె
- రాష్ట్ర మహిళలకు ప్రపంచ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్, మహానాడు:
రాష్ట్ర మహిళలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి ని కొనియాడారు. కుటుంబ వ్యవస్థను ముందుకు నడపడంలో మహిళల త్యాగం మహోన్నతమైనదన్నారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు.



ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు.

పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర మహిళాభ్యున్నతికోసం అమలు చేసిన పలు కార్యక్రమాలు వారి సాధికారతకు దోహదం చేయాశయని కేసీఆర్ గుర్తు చేశారు. మహిళల ఆరోగ్యం, సంరక్షణ, సంక్షేమం తో పాటు పలు కీలక అభివృద్ధి పథకాలల్లో మహిళకే ప్రాధాన్యతనిచ్చామన్నారు. వారి కేంద్రంగానే పథకాలను అమలు చేశామని కేసీఆర్ తెలిపారు.

తెలంగాణ ప్రగతిలో మహిళలను నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం భాగస్వామ్యం చేసిందన్నారు. అదే స్ఫూర్థిని కొనసాగిస్తూ మహిళాసాధికారతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వారిని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని కేసీఆర్ తెలిపారు.

## ఎన్ని కాన్పులకైనా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు

- గతంలో రెండు కాన్పుల వరకు ప్రసూతి సెలవులు
- మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

మార్కాపురం: జనాభా సమతుల్యత గురించి ముఖ్యమంత్రి కొంత కాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే...యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని సిఎం చెపుతున్నారు. ఎక్కువ మంది పిల్లలను కనండి అని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చారు.






పిల్లల్ని కనకపోవడం వల్ల, మితిమీరిన జనాభా నియంత్రణ వల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురుతున్న సమస్యలను ఆయన పదే పదే గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను తొలగించారు. ఈ మేరకు చట్టంలో మార్పులు చేశారు. పిల్లల్ని కనిపెంచే విధానాలను ప్రోత్సహించాలని ఈ రోజు మరో కీలక నిర్ణయం ప్రకటించారు.

సాధారణంగా ప్రతి మహిళా ప్రభుత్వ ఉద్యోగినికి రెండు కాన్పులకు ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుంది. ఆరు నెలల చొప్పున జీతంతో కూడిన ఈ సెలవులు వారికి ఉంటాయి. అయితే ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని చెపుతున్న ముఖ్యమంత్రి....దాన్ని ప్రోత్సహించేందుకు ఇకపై ఎంత మంది పిల్లల్ని కన్నా..అన్ని కాన్పులకూ ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ఇది అమల్లోకి వస్తే.... ఎన్ని కాన్పులు జరిగినా అన్నింటికీ ఆ ఉద్యోగినికి ప్రసూతి సెలవులు లభిస్తాయి.

ఉమెన్స్ డే రోజు సిఎం వారికి ఉపయోగకరమైన నిర్ణయాన్ని వారి కోరిక మేరకు ప్రకటించారు.

## మహిళలకు హక్కులపై అవగాహన అవసరం

- జూనియర్ సివిల్ జడ్జి నైమిశా

విజయనగరం, మహానాడు:
చీపురుపల్లికి చెందిన కెంబూరి నైమిశా చిన్నతనం నుంచి పట్టుదలతో ఉండేది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో కెంబూరి నైమిశా ఇంటికి నిత్యం వందలాదిమంది ప్రజలు వచ్చి తమ ఇబ్బందులను విన్నవించుకొని సహాయం చేయమని కోరుతుండేవారు. చిన్నతనంలోనే అలాంటి ఎన్నో సమస్యలను దగ్గరుండి చూసిన నైమిశా తాను కూడా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని అనుకునేది. తండ్రి భరత్ మోహన్ బ్యాంకు మేనేజర్‌గా పనిచేసేవారు. అయితే తనకు బ్యాంక్ మేనేజర్‌గా తన కెరియర్ ఆగిపోవడం ఇష్టం లేక ఎలాగైనా సివిల్ సర్వీసెస్ లో ఉద్యోగం దక్కించుకోవాలని తనకున్న బ్యాంక్ ఉద్యోగాన్ని వదులుకొని సివిల్స్ కోసం ప్రిపేర్ అయ్యాడు. అయితే ఆయన ఎంత కష్టపడ్డా సివిల్స్ లో మాత్రం స్థానం దక్కించుకోలేకపోయాడు. దీంతో అటు బ్యాంకు ఉద్యోగం లేక, కష్టపడి చదివినా సివిల్స్ లో ఉద్యోగం పొందలేక మానసికంగా ఎంతో ఇబ్బంది పడుతుండేవాడు.

అయితే ఆ తరువాత కొద్దిరోజులకు తేరుకున్న నైమిషా తండ్రి భరత్ మోహన్ తాను పొందలేని ఉన్నత హోదా ఉన్న ఉద్యోగం తన కూతురు ద్వారా అయినా సరే నెరవేర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన కూతురు నైమిశాను ఉన్నతాధికారిగా చూడాలని తనకున్న అనుభవంతో గైడెన్స్ ఇచ్చేవాడు. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత లాసెట్ రాయించాడు. అలా రాసిన లా సెట్‌లో 300 ర్యాంకు రావడంతో ఆంధ్ర యూనివర్సిటీలో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించేందుకు జాయిన్ అయింది. అలా అక్కడ ఐదు సంవత్సరాలు ఇంటిగ్రేటెడ్ కోర్స్ పూర్తి చేసిన నైమిశా అనంతరం విజయనగరం లా బార్ అసోసియేషన్‌లో





మెంబర్‌గా జాయిన్ అయింది.

తరువాత జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్షలు రాసేందుకు కొన్ని మెటీరియల్స్ తీసుకొని ఇంట్లోనే ఉండి ప్రిపేర్ అవ్వడం ప్రారంభించింది. నిరంతరం తన దగ్గర ఉన్న పుస్తకాలనే చదువుతూ తెలియని విషయాలు తన తల్లిదండ్రులతో పాటు పలువురు సీనియర్ న్యాయవాదుల వద్ద తెలుసుకొని జ్యుడీషియల్ ఎగ్జామ్ రాసింది. ఎట్టకేలకు చదువు పూర్తి చేసుకున్న రెండు సంవత్సరాలకే జూనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగం పొందింది.

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో కెంబూరి నైమిశా తల్లి తండ్రుల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా నైమిశ మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం తెలుసుకోవాలని, సమాజంలో మహిళలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తమ హక్కుల ద్వారా మాత్రమే వాటిని ఎదుర్కోవాలని చెబుతుంది.

## ఆడబిడ్డ పుడితే రూ.50 వేలు, మగబిడ్డకి గోవు!

- మహిళా దినోత్సవం నాడు ఎంపీ కలిశెట్టి వినూత్న ప్రకటన

విజయనగరం, మహానాడు:
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా విజయనగరం జిల్లా రాజీవ్ స్పోర్ట్స్ మైదానంలో ప్రభుత్వం తరపున కలెక్టర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, స్థానిక శాసన సభ్యురాలు అధితి విజయలక్ష్మి గజపతి రాజు, రాష్ట్ర తూర్పు కాపు చైర్మన్ పాలవలస యశస్వి, జిల్లా ఎస్పీ, జిల్లా ముఖ్య అధికారులు, నాయకులు, కార్యకర్తలు, వేల మంది మహిళలతో కలిసి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు.

ఈ విశ్వంలో ప్రాణ సృష్టికి, అన్ని విజయాలకు స్త్రీశక్తి కారణమని, అలాంటి స్త్రీమూర్తుల రోజైనా మహిళా దినోత్సవంలో పాల్గొనడం సంతోష కరంగా ఉందన్నారు. అలాగే ఈరోజు ఈ విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గానికి మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌గా ఎదగటానికి వేసినా ప్రతి అడుగులో స్త్రీశక్తులు ఉన్నారని, అందులో ప్రథమంగా తన మాతృమూర్తి కలిశెట్టి సూరప్పమ్మ స్ఫూర్తిదాయకామని, అలాగే నా ప్రయాణంలో నా సతీమణి ప్రభ నాయుడు నా కష్టంలో ముందుండి విజయంలో నన్ను ముందుకు నడిపించారని, విద్యార్థి దశలో మేడం సత్యవతి, రాజకీయ దశలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి మహిళా స్పీకర్ కావలి ప్రతిభ భారతి, సేవ మార్గంలో స్ఫూర్తినిచ్చిన ఎన్టీఆర్ ట్రస్ట్ అధినేత్రి నారా



భువనేశ్వరమ్మ, ఇలా చెప్పుకుంటూ పోతే పరోక్షంగా ఎంతో మంది మహిళా స్త్రీమూర్తులు నా విజయానికి ప్రముఖ పాత్ర వహించారని తెలిపారు.

ముఖ్యంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జనాభా పెరుగుదలకు చేపట్టిన చర్యలు మేర ఇచ్చిన పిలుపుమేరకు విజయనగరం పార్లమెంటు పరిధిలో ప్రతి ఇంట్లో వరుసుగా మూడో సంతానం ఆడబిడ్డ అయితే ఆ బిడ్డ సంరక్షణ కొరకు అక్షరాల 50 వేల రూపాయలను తన గౌరవ వేతనం నుంచి ఆ బిడ్డ పేరున డిపాజిట్ చేస్తానని, అలాగే మూడో కాన్పు మగ బిడ్డ అయితే ఆ బిడ్డ పేరున వారింటికి ఒక గోవును పంపిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా సభలోని మహిళలు హర్షధ్వనులతో అభినందించారు.



## వేస్ట్ టు ఎనర్జీ!

- రాజహేంద్రవరం - కాకినాడ మధ్య ప్లాంట్ ఏర్పాటుకు అడుగులు
- 20 మున్సిపాలిటీల వ్యర్థాలు ఈ యూనిట్ కి...
- మంత్రి నారాయణ వెల్లడి

అనపర్తి, మహానాడు: రాజమహేంద్రవరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లతో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీల చెత్తను కొత్తగా ఏర్పాటు చేసే ప్లాంట్ కు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ తెలిపారు. అనపర్తి నియోజక వర్గంలో శనివారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా మున్సిపాలిటీల నుంచి వచ్చే చెత్త నుంచి ఆదాయం సమకూర్చే క్రమములో విద్యుత్ ను తయారు చేసే ప్లాంట్ లని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఇందులో భాగంగా ప్లాంట్ ఏర్పాటు కోసం అనువైన ప్రదేశం గుర్తించడం కోసం అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రపురం, కాపవరం గ్రామాల్లో స్థలాలను పరిశీలించినట్టు మంత్రి చెప్పారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన సందర్భంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నామని, ప్లాంట్ ఎర్పాటు చేసే క్రమంలో చుట్టుపక్కల మున్సిపాలిటీలకు అనుకూలంగా ఉండేలా స్థలాన్ని అన్వేషిస్తున్నట్టు అందుకే మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులను జారీ చేశామన్నారు.

రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలతో స్వచ్ఛాంధ్ర దిశగా కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్లాంట్‌లో 20 మున్సిపాలిటీల నుంచి ససేకరించిన వ్యర్థాల నుంచి సంపద సృష్టి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారన్నారు.

## సమాజానికి వెలుగు స్త్రీ!

- ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, మహానాడు:
నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోట సెంటర్ లో రోడ్డు సేఫ్టీ వారి ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. పారిశుధ్య మహిళా కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రపరిచారు. పారిశుధ్య కార్మికులకు రిఫలెక్ట్ జాకెట్లను అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కుటుంబాన్ని కాపాడే బలం సమా జంలో వెలుగు నింపే శక్తీ మహిళకు మాత్రమే సాధ్య మని.... మహిళల అంటేనే అభివృద్ధి సమాజ పురో గతి అని తెలిపారు. మహిళా సాధికారిత సాధ్యమైన ప్పుడే దేశాభివృద్ధి పూర్తిగా సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



**ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు మరియు కార్యకర్తలతో కలసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుపుకున్న ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్**



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 09, మార్చి 2025 ‖

## పిలిచినా, పిలవకున్నా హాజరు కాదలుచుకోలేదు

- ఎంపీ వద్దిరాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపాటు




హైదరాబాద్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షాల్ని నెరవేర్చడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. కేంద్రంలోని బిజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.ఈ రెండు పార్టీలు పరస్పర సహకరంతో జోడెద్దుల బండి మాదిరిగా కలిసి ముందుకు సాగుతున్నాయన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యతన జరిగిన సమావేశానికి తమ పార్టీ ఏంపీలు డుమ్మా కొట్టారనడం ఏ మాత్రం సరికాదని, పిలిచినా, పిలవకున్నా తాము హాజరు కాదల్చుకోలేదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, రైతు, విద్యార్థి,యువజన,మహిళా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎంపీ వద్దిరాజు ఎండగట్టారు.కాంగ్రెస్ అలవికాని 432 హామీలిచ్చి అధికారంలోకి వచ్చి, వాటిని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెంది "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

అందులో భాగంగానే ఎంపీల సమావేశం అంటూ హడావుడి చేసిందని, కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు పెట్టకుండా,నెల రోజుల తర్వాత పెట్టడంతోనే కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలకు అర్థమయ్యిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 38 సార్లు,ఉప ముఖ్య మంత్రి విక్రమార్క, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ నిధులు తేలేక ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రధాన ప్రతిపక్షంపై అనవసరమైన విమర్శలకు దిగుతుండడం శోచనీయమన్నారు.

రంగారెడ్డి-పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదాతో పాటు నిధులు, సమక్క-సారక్క జాతరకు జాతీయ పండుగ గుర్తింపు తీసుకు రావడంపై కాంగ్రెస్, బీజేపీలు ,ఆ పార్టీకి చెందిన 16మంది ఏంపీలకు ఏ మాత్రం పట్టింపు లేకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారు మయంగా రూపుదాల్చిందని వివరించారు.

## ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే

- ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే
- మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది
- ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు రేవంత్ రెడ్డి?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్: ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది?

కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చింది. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు.

మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు. ఇందిరమ్మ రాజ్యంలో.. కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయింది. ఆరోగ్య మహిళ బంద్ అయింది. పింఛన్ల పెంపు బంద్ అయింది. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది.

న్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు.ఇప్పుడమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను.

మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు.

మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదు. పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన 'బంగారు తల్లి' పథకాన్ని పునరుద్ధరిస్తం అన్నరు. పథకమే లేదు.

అంగన్వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18,000 లకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తం అన్నరు. ఆలోచనే లేదు. ఆశా వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రాష్ట్రం లో మహిళలకు రక్షణ కరువైంది

మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఘటనలు నిత్యకృత్యమయ్యాయి.

మహిళలపై నేరాలు అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. మహిళా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి,గురుకులాల్లో విద్యార్థినులు బలవన్మరణాలకు పాల్పడుతుండటం దారుణం. మహిళా సాధికారికత, భద్రత మాటలకే పరిమితమైంది. ఈ ప్రభుత్వానికి నిజంగా మహిళల పట్ల గౌరవం ఉంటే, వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే నేడు జరిగే ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో ఈ హామీల అమలు ఖచ్చితమైన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ చేసిన మోసానికి గాను నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో యావత్ కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.


## కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు

- పొన్నం ప్రభాకర్

కరీంనగర్: తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి లేఖ రాశారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళతారని పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండుసార్లు, గురువారం, ఆదివారం మాత్రమే రైలు వెళు తోందని అన్నారు. ఆ ఎక్స్ ప్రెస్ రైలు తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో బయలుదేరుతుందని అన్నారు. యూపీఏ హయాంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతికి వెళ్లడానికి వీలుగా ఈ రైలును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు.

## హామీలు ఇచ్చినప్పుడు తెలియవా రేవంత్?

- ఇప్పుడు చేతులెత్తేయడం మోసం చేయడమే
- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ




హైదరాబాద్, మహానాడు: కాంగ్రెస్ పాలనలో మహిళలకు సంక్షేమం కొరవడింది.

ఏం సాధించారని మహిళా శక్తి పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పెరేడ్ గ్రౌండ్స్ లో సభ పెట్టింది. ఈ సభ పేరిట పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోంది.

మహిళలకు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చారు. అధికారం లోకి వచ్చాక మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మరచిపోయింది. కేసీఆర్ ప్రభుత్వం లో మహిళలకు అమలైన అనేక పథకాలు రేవంత్ పాలనలో నిర్వీర్యం అయ్యాయి. ఉచిత బస్సు పథకాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు .అందులో అనేక లోపాలు ఉన్నాయి.బస్సుల సంఖ్య తగ్గించారు. 500 రూపాయలకు సిలిండర్ అని చెప్పి కొంత మందికే ఇస్తున్నారు. మహాలక్ష్మి పేరిట మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామన్నారు. ఏమైంది ? గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చారు ..వాటిలో మహిళలకు సంబంధించినవి అనేకం ఉన్నాయి .వాటి అమలు పై శ్రద్ధ లేదు. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చేతులెత్తేశారు

నిన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తులం బంగారం ఇవ్వలేమని చెప్పేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక పరిస్థితి బాగా లేనందునే గ్యారంటీలు అమలు చేయలేకపోతున్నామని అంటున్నారు. ఎన్నికల్లో అప్పులు పెరిగిపోయాయని రేవంత్ రెడ్డే అన్నారు. అప్పులు పెరిగినపుడు హామీలు అమలు చేసే విషయం అపుడే రేవంత్ రెడ్డికి తెలియదా ?

తమకు ఆదాయం పెంచుకోవడం ఎలాగో తెలుసు హామీలు అమలు చేయడం కూడా తెలుసు అని ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. ఇపుడేమో ప్రజలను మోసం చేసే విధంగా మాట్లాడు తున్నారు. లంకె బిందెలు ఉన్నాయనుకున్నా .లేవు అని సీఎం స్థాయి వ్యక్తి అనొచ్చా. లంకె బిందెల గురించి తాంత్రికులు ,మాంత్రికులు ,దొంగలే మాట్లాడుతారు రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలు మాని మహిళా శక్తి సభలో మహిళలకు ఇచ్చిన హామీల అమలు పై స్పష్టమైన ప్రకటన చేయాలి. మహిళలు తమ హక్కుల సాధనకు పోరాడాలి

## జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

- మహిళా చట్టం అమలు చేయకపోవడంతో రాజకీయంగా నష్టపోయితున్న మహిళలు
- కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే
- మహిళలకు నెలకు 2500 ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వెంటాడుతాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- తెలంగాణ భవన్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదించినప్పటికీ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని, దాంతో దేశవ్యాప్తంగా మహిళలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమల్లో లేనందువల్ల ఇటీవల ఎన్నికలు జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి రాష్ట్రాల్లో చాలా మంది మహిళలు ఎమ్మెల్యేలుగా కాలేకపోయారని, త్వరగా జనగణన చేస్తే రాబోయే బిహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలవుతారని అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్



పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో జరిగిన వేడుకలకు ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు.

ఈ సంవర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ 2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలను స్వాగతిస్తున్నామని, అయితే మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసు కుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందా లేదా స్పష్టత ఇవ్వాలి, అంగన్ వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచక పోవడం సరికాదని, తక్షణమే వారికి జీతాలను పెంచాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని, మహిళల కోసం కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్నాటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ధ్వజమెత్తారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని, అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. కాగా, సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉందని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. మహిళలకు కులమతాలు లేవని, మహిళలది ఒకే కులమని, మహిళలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు.

ఇండ్లల్లో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలని చెప్పారు. అమెరికా 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్ లో మాత్రం అది 17 శాతంగానే ఉందని, దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతామని వివరించారు. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా ? అన్నది ఆలోచించాలని, ముఖ్యంగా పని ప్రదేశంలో టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారని, అయినప్పటికీ అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి... వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు.

## ఇది ఓ ఆనంద సమయం

- ఎక్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నా తోటి మహిళా సోదరీమణులతో సంభాషించడం ఆనందాన్ని కలిగించింది. కుటుంబాల సాధకబాధకాలు ఎన్ని ఉన్నా, ఎన్ని అవాంతరాలు ఎదురైనా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూ భవిష్యత్తు కోసం కంటున్న కలలను నెరవేర్చుకోవడం దిశగా అడుగులు వేస్తున్న మహిళలతో ముచ్చటించాను. మహిళా దినోత్సవం కేవలం ఉత్సవంగా జరుపుకోవడం కోసమే కాకుండా మహిళలు తమలో ఉన్న శక్తిని, బలాన్ని వెలికి తీయడానికి, సాధికారత సాధించడానికి నాంది కావాలని ఆకాంక్షిస్తున్నాను.

## మహిళా భాగస్వామ్యం లేనిదే మనుగడ అసాధ్యం

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, మహానాడు: అన్ని రంగాల్లో 60% భాగస్వామ్యం కల్పించడమే కాక.... మహిళల ప్రగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలో శనివారం ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్, రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎస్కేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దినోత్సవంలో ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఆడపిల్లల ఉన్నతికి చేసే కార్యక్రమాలలో తాను భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. తల్లి మాదిరిగానే కుటుంబంలోని, సమాజంలోని మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే రాము అన్నారు. ముఖ్యంగా కుటుంబంలోని మహిళలకు స్వతంత్రం ఇచ్చి వారికి ఆసక్తి ఉన్న రంగంలో ఎదగడానికి ఆసరా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానంగా ఆడపిల్లల చదువులు ప్రతి తల్లిదండ్రులు తప్పకుండా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో అనేక అంతర్జాతీయ గుర్తింపు పొందిన కంపెనీలు మహిళల సారథ్యంలో నడుస్తున్నాయి అంటే వారి ప్రతిభ ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రపంచం ఇంత ముందుకు పోతున్న దురదృష్టవశాత్తు ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంటర్ విద్య తర్వాత పెళ్లిళ్లు చేయడం, అనాగరికం.. దురాచారంతో సమానమని ఎమ్మెల్యే రాము అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా విభాగ అధ్యక్షురాలు వాణి, కోశాధికారి జయంతి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సుగుణవతి, సామాజికవేత్త కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, గుడివాడ ఎన్జీవో అధ్యక్షుడు కేపి రావు, కార్యదర్శి జి.రాజేంద్ర ప్రసాద్, జిల్లా నాయకులు షేక్ ఫరీద్ బాషా... ఎస్కేపి ఫౌండేషన్ ఆర్గనైజర్ తార, రాజ్ కుమారి శాంత కుమారి, మాజీ కౌన్సిలర్ కోటా శ్రీ రంజని, టీడీపీ నాయకులు బొంబాయి శీను, ధారా రమేష్, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## నవమాసాల్లో కూటమి సర్కార్ నవ మోసాలు!

- మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఫైర్

తాడేపల్లి, మహానాడు: నవ మాసాల్లో మహిళలకు నవ మోసాలను పరిచయం చేసిన కూటమి ప్రభుత్వానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిపే అర్హత లేదని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు.





తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఆకర్షణీయమైన హామీలతో మహిళలను నమ్మించి, అధికారంలోకి రాగానే పథకాల అమలులో వారికి మొండిచేయి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పాలనలోనే మహిళలు నిజమైన సాధికారితను అందుకున్నారని అన్నారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలు నరకాన్ని అనుభవిస్తు న్నారు. ఈ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జరుపుకోలేని స్థితిలో ఉన్నారు. వైయస్ జగన్ పాలనలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు నిలదొక్కుకునే విధంగా వ్యవహరించారు. ఒక అన్నగా, తమ్ముడిగా, తండ్రిగా అందరి గుండెల్లో గుడి కట్టుకున్నారు. గత అయిదేళ్ళు మహిళలను మహరాణులుగా చూసుకున్నారు.

ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఓట్ల కోసం కూటమ పార్టీలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఏమయ్యిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళ భద్రతను కూటమి గాలికి వదిలేసింది. జగన్ కంటే ఎక్కువ మేలు చేస్తామంటూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి, వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రభుత్వం మహిళలను నిలువునా నట్టేట ముంచిందని ఆరోపించారు.

## మహిళలను నగ్నంగా ఊరేగించిన చరిత్ర బీజేపీది!

- మహిళా దినోత్సవం నాడు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శ

విజయవాడ, మహానాడు: మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. స్త్రీ లేకపోతే జననం లేదు. గమనం లేదు. అసలు సృష్టే లేదు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుంది. ఈ రోజు దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదు. ఓటు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టింది. వికసిత భారత్ లో గంటకు 50 మందిపై భౌతిక దాడులు, రోజుకి 80 మందిపై లైంగిక వేదింపులు జరగడం అత్యంత శోచనీయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా, షర్మిల ఏమన్నారంటే.. పేరుకే నారీశక్తి వందన్ అదినియమ్. ఆచరణలో మహిళలను నగ్నంగా ఊరేగించిన చరిత్ర బీజేపీది తన అనుబంధ సంఘాలది.

మహిళల భద్రతపై ఎన్ని ఫాస్ట్రాక్ చట్టాలు ఉన్నా పేరుకు తప్పా.. ఆచరణలో శూన్యం. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదు.

గడిచిన 10 ఏళ్లలో 2 లక్షల వేధింపుల కేసులు నమోదు కావడం, గత 5 ఏళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరగడం, 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణం. మహిళలపై దాడులలో ఆంధ్రప్రదేశ్ నెంబర్.1 గా ఉండటం సిగ్గుచేటు.

హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. మరోవైపు మహిళా సాధికారిత అంటూ చేస్తున్నది కూడా మోసమే. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ.15 వందల ఆర్థిక సహాయం, సున్నా వడ్డీకే రుణాలు,

తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15 వేలు లాంటి పథకాలు ఇస్తామని.. మహిళలకు టోకరా పెట్టారు తప్పిస్తే ఉద్ధరించింది శూన్యం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, మార్చి 2025


## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు, మహానాడు: ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నూజివీడు మంత్రి క్యాంప్ ఆఫీసులో శనివారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి వివరించారు.

పనిచేసే చోట మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సఖీ కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదించాలని, వారికి అవసరమైన సహకారం




లభిస్తుందని చెప్పారు. మహిళాభ్యున్నతి కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నది అన్నారు. కాగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేసి ఘనంగా సన్మానించారు.

## ఎస్సీ అభ్యర్థులు మరోసారి నష్టపోతారు

- మాదిగ రిజర్వేషన్ అమలు లేకుండా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తే ఎస్సీ అభ్యర్థులు మరోసారి నష్టపోతారు!
- బీజేపీ కేంద్రంలో 10 ఏళ్లు కాలయాపన చేసింది
- బీఆర్ఎస్ నేత డా.ఎర్రోళ్ళ శ్రీనివాస్



హైదరాబాద్: GO 29 ద్వారా, ఇప్పటికే SC అభ్యర్థులు నష్టపోయారు, ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా రిజల్ట్ ఇస్తే మరొకసారి SC, అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారు! కేవలం నిరుద్యోగులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడదని మర్చిపోవద్దు!

తెలంగాణలో SC కులంలో ఉన్న మాదిగ (SC-Madiga) మరియు ఇతర ఉపకులాలకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోంది. సుప్రీంకోర్టు SC వర్గీకరణను అమలు చేయాలని తీర్పు ఇచ్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది, కానీ బీజేపీ కేంద్రంలో 10 ఏళ్లు కాలయాపన చేసింది. ఇప్పుడు సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు వచ్చినా, కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేయకుండా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తే, SC మాదిగ అభ్యర్థులు తక్కువ రిజర్వేషన్ పొందే పరిస్థితి వస్తుంది!

వర్గీకరణ లేకపోతే మెజారిటీ రిజర్వేషన్ SC ఇతర కులాలకు వెళ్ళిపోతుంది. దీంతో SC మాదిగ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు, ఆర్థికంగా సామాజికంగా కూడా వెనుకబడతారు.

కెసిఆర్ నాయకత్వంలో మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలని కేంద్ర ప్రభుత్వానికి మాదిగ రిజర్వేషన్ చట్టం చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపింది మనకు తెలిసింది. అంటే మాదిగల పట్ల మాదిగ ఉపకులాల పట్ల బిఆర్ఎస్ పార్టీకి ఒక కమిటీమెంటు, ఒక కన్సల్ట్, ఉందని మేము ఆరోజు తెలంగాణ సాధించిన వెంటనే అసెంబ్లీ తీర్మానం చేసి చట్టపరంగా కేంద్రానికి ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైంది

- చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు
- ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నల్లగొండ: ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని, ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమేనని



అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని, కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

## మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం

- మేనిఫెస్టో హామీలకు మంత్రివర్గం ఆమోదం : కమిటీ ఏర్పాటు
- ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా



ఢిల్లీ: అర్హులైన మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందించే మహిళా సమృద్ధి యోజన పథకాన్ని త్వరలో అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. ఎన్నికల సమయంలో అర్హులైన మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ హామీని త్వరలో నెరవేరుస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఎన్నికల మేనిఫెస్టో హామీలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ముఖ్య మంత్రి వెల్లడించారు. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సహాయం పథకాన్ని ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ పథకం అమలు పర్యవేక్షణకు తన నేతృత్వంలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

కమిటీలో ఆశిష్ సూద్, పర్వేశ్ శర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు ఉన్నట్లు చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదుకు ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని రేఖా గుప్తా పేర్కొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు బస్సు ఫ్రీ

అమరావతి, మహానాడు: ఏపీ రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం సిబ్బందికి పలు సూచనలు చేసింది. టెన్త్ విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపోయినా హాల్ టికెట్ చూసి పల్లె వెలుగు/అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కించుకోవాలని ఆదేశించింది. పబ్లిక్ హాలిడే



రోజుల్లోనూ పరీక్షలు ఉంటే అనుమతించాలని పేర్కొంది. ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డివి జోకర్ మాటలు

- ఉద్యోగులకు బిల్లులు చెల్లించని అసమర్థ ప్రభుత్వం ఇది
- మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నా అంటున్న రేవంత్ రెడ్డి ఫార్ములా ఈ రేసు ను ఎందుకు తప్పు పట్టారు?
- ఇది అఖిల పక్ష మీటింగ్ కాదు
- బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ లో ఓ మీడియా చర్చా వేదికలో అనేక అంశాలు ప్రస్తావించారు. సీఎం,మంత్రుల మాటలను చూస్తుంటే సుతి , మతి ,గతి లేని ప్రభుత్వం ఉందని అర్థమవుతుంది. సీఎం ,మంత్రుల మధ్య సమన్వయం లేదు. ఓ వైపు ఇపుడు సీఎం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు అంటున్నారు. ఆరు గ్యారంటీలు ,420 హామీలు ఇచ్చినపుడు తమకు ఆర్థిక పరిస్థితి గురించి తెలుసు అన్నారు.

నెలకు 500 కోట్ల రూపాయలు కూడా పెట్టుబడి వ్యయం చేసే స్థితి లేమని సీఎం అంటున్నారు. మరోవైపు అహ్మదాబాద్ కన్నా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాలు బాగున్నాయని ఒలింపిక్స్ నిర్వహిస్తామని అంటున్నారు.

సీఎం రాష్ట్ర పరువు తీస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలకు ఒలింపిక్స్ నిర్వహణకు అసలు సంబంధం ఉందా ?

సీఎం రేవంత్ రెడ్డి వి జోకర్ మాటలు. కాంట్రాక్టర్లు తమ బిల్లులు చెల్లించాలని భట్టి ఛాంబర్ దగ్గర ధర్నా చేశారు. మొహం చూపించలేక వెనక గేటు నుంచి భట్టి పారిపోయారు. కాంట్రాక్టర్లకు ,సర్పంచ్లకు ,ఉద్యోగులకు బిల్లులు చెల్లించని అసమర్థ ప్రభుత్వం ఇది.

20 శాతం కమిషన్లు తీసుకుని బిల్లులు ఇస్తున్నారు.

గత ఒలింపిక్స్ నిర్వహణకు లక్షన్నర కోట్ల రూపాయల ఖర్చు అయ్యింది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఒలింపిక్స్ నిర్వహణ నుంచి పారిపోతున్నాయి. మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపంగె నూనె అన్నట్లు ఉంది సీఎం రేవంత్ తీరు. ఒలింపిక్స్ నిర్వహణకు ముందు దేశం సిద్ధం కావాలి. రాష్ట్రం కాదు. సీఎం సంచలనాలకోసం గప్పాలు కొడుతున్నారు.

మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నా అంటున్న రేవంత్ రెడ్డి ఫార్ములా ఈ రేసు ను ఎందుకు తప్పు పట్టారు? ఫార్ములా ఈ కి 45 కోట్లు ఖర్చయితే 750 కోట్ల ఆదాయం వచ్చింది. 250 కోట్ల రూపాయలతో మిస్ వరల్డ్ పోటీలు జరిగితే అందులో కూడా అవినీతి జరుగుతుందా ? కే టీ ఆర్ పేరును ఫార్ములా ఈ లో బద్నామ్ చేసి జైల్లో పెట్టాలనుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వి ద్వంద్వ ప్రమాణాలు. ఈ ప్రభుత్వం లో చెప్పినవి ఏవీ అమలు కావడం లేదు. మార్చి 1 నుంచి రేషన్ కార్డుల పంపిణీ అన్నారు ..ఏమైంది? తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అని రేవంత్ ఓ వైపు అంటూ కేసీఆర్ ను తిడితే ఎలా? పద్నాలుగు నెలల్లోనే తెలంగాణ దేశానికి మోడల్ అయిందా? కేసీఆర్ కృషితోనే




తెలంగాణ రోల్ మోడల్ అయ్యింది.

జాతీయ వేదికల మీద రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీయొద్దు. ముందు చిన్న కాంట్రాక్టర్లు ,రిటైర్డ్ ఉద్యోగులు ,మాజీ సర్పంచ్ లకు బిల్లులు ఇచ్చిన తర్వాత సీఎం వేరే పెద్ద విషయాలు మాట్లాడాలి. అఖిలపక్ష ఎంపీ ల సమావేశానికి కాంగ్రెస్ ఎం ఐ ఎం మాత్రమే హాజరయ్యాయి .ఇది అఖిల పక్ష మీటింగ్ కాదు .దశ దిశ లేని మీటింగ్.

ఎనిమిది మండి కాంగ్రెస్ ఎంపీ లు ఎనిమిది మంది బీజేపీ లు కలిస్తే గుండు సున్నా ..రాష్టానికి ఒరిగేది ఏమీ లేదు. బీ ఆర్ ఎస్ ఎంపీ లకు తెలంగాణ సమస్యలపై పార్లమెంటు లో పోరాడే సత్తా ఉంది. రాష్టంలో కాంగ్రెస్ బీజేపీల బంధం కొనసాగుతోంది. మోడీ రేవంత్‌లు బడే భాయ్ చోటే భాయ్ ల్లాగా వ్యవహరిస్తూ బీ ఆర్ ఎస్‌ను అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే ఎలా ?

## మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలి : సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, మహానాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో విమలభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమల భాను అధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుక నిర్వహించారు. విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు సమపాళ్లలో ప్రాధాన్యత లభిస్తుంది అని, దేశ స్థితి గతులు మార్చడం లో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు. మహిళలు అన్నీ



రంగాలలో రాణించాలని, అలాగే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని, జగ్గయ్యపేట పరిసర ప్రాంత ప్రజల కోసం విజయవాడ బెస్ట్ హాస్పిటల్ వారు నెలలో ఒకసారి ఉచిత వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ ఎండి డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ గారిని కోరారు.

విమలభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమలభాను మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ స్థాపించిన నాలుగేళ్ళలో జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. నియోజక వర్గంలో ఎవరు చేయలేని సేవ కార్యక్రమాలు విమలభాను ఫౌండేషన్ ద్వారా చేసినట్టు తెలిపారు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్య బృందాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, వీరమహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభ్యున్నతికి సర్కారుకు కృషి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు, మహానాడు: మహిళా దినోత్సవం సందర్భంగా లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఎం. కవిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు ఎదుగుదలకు కట్టుబడి ఉందని, మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం లాంటి కార్యక్రమాలతోపాటు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సబ్సిడీలను కూడా ఈ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

డాక్టర్ కవిత మాట్లాడుతూ ఇంటితోపాటు సమాజాన్ని కూడా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మగువల దేనని, ఇంట్లో పిల్లల్ని సరైన పద్ధతిలో పెంచితే సమాజం కూడా మంచి పద్ధతుల నడుస్తుందని తెలిపారు. ఇంట్లో ఉన్న మగపిల్లలకు స్త్రీల పట్ల ప్రవర్తించాల్సిన తీరును చెప్పాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాదె వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మగువలే సృష్టికి మూలమని, ఈ సృష్టి కేవలం వారి వలనే నడుస్తుందని అన్నారు. ప్రతిరోజు మహిళలదేనని, వారు లేకుండా రోజు గడిచే పరిస్థితి లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణ పెన్న రీజినల్ మహిళా కో ఆర్డినేటర్ బోనీ పార్వతి నాయుడు, కో ఆర్డినేషన్ కమిటీ నెంబర్ పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, మహిళా కార్పొరేటర్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా, పట్టణ విభాగాల మహిళా నాయకులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.







## గొర్రెలను దొంగలించిన వైసీపీ కార్యకర్తలు

- దొంగలను పట్టుకొని అప్పగించినా పట్టించుకోని పోలీసులు
- భూ సమస్యలపై వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన నేతలు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి రామ్, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి

మంగళగిరి, మహానాడు: స్థానిక టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి భూ సమస్యలు, వివిధ సమస్యలపై అర్జీలు వచ్చాయి. వీటిని స్వీకరించి వారి సమస్యలపై వెను వెంటనే అధికార్లకు ఫోన్లు చేసి అర్జీల పరిష్కారానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి రామ్, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరీ లు కృషి చేశారు. అర్జీలు రిపీట్ అవ్వకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఫోన్‌లో సూచించారు.

- నంద్యాల జిల్లా, సిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లె గ్రామానికి చెందిన తుమ్మూరు కోటి రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని అధికారులకు ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని.. దయ చేసి తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.
- చిత్తూరు జిల్లా, వి.కోట మండలం రామనాథపురం గ్రామానికి చెందిన పి.కే సరస్వతి విజ్ఞప్తి చేస్తూ.. తాము యానాదులమని తమకు భూమి అమ్ముతానని తమ వద్ద డబ్బులు తీసుకొని మోహన్ రావు అనే వ్యక్తి మోసం చేశాడని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- తమ భూమిని సర్వే చేసి రాళ్లు పాతాలని ఎన్నిసార్లు అధికారు లకు అర్జీ పెట్టుకున్నా.. సర్వేయర్లు అసలు పట్టించుకోవడం లేదని.. దయ చేసి అధికారులు పట్టించుకొని తమ భూ సమస్యను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా, నిమ్మనపల్లి గ్రామాకి చెందిన రంగయ్య



అనే వ్యక్తి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు.

- అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం ఇమ్మపాలెం గ్రామానికి చెందిన దుల్ల శంకరరావు విజ్ఞప్తి చేస్తూ చేస్తూ.. గత వందేళ్ళకు పైగా తాము వారసత్వంగా అనుభవిస్తున్న భూమికి పాస్ పుస్తకాలు ఇచ్చి తమ పేరు మీద ఆన్ లైన్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా, సి.బెళగల్ మండలం కొలకల్లు గ్రామానికి చెందిన పి.జమ్మన్న విజ్ఞప్తి చేస్తూ.. తమ గొర్రెలను వైసీపీ పార్టీ వారు దొంగతనం చేస్తున్నారని.. దొంగలను తాము స్వయంగా పోలీసులకు పట్టించినా కేసు పెట్టకుండా వారిని విడిచిపెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. దొంగలను అరెస్ట్ చేసి తనకు న్యాయం జరిగేలా చూడాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.
- ఎన్టీఆర్ జిల్లా, విజయవాడకు చెందిన విద్యాదరరావు విజ్ఞప్తి చేస్తూ.. తనకు గుంటూరు జిల్లా పెదనందిపాడులో 2.16 ఎకరాల భూమి ఉందని.. కాని రెవెన్యూ రికార్డుల్లో తగ్గించి చూపుతున్నారని.. దాన్ని సరిచేయాలని ఎన్ని సార్లు అధికారులకు అర్జీ పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశాడు.
- గూంటూరు జిల్లా, మంగళగిరికి చెందిన రాయపాటి రాఘవమ్మ విజ్ఞప్తి చేస్తూ.. మంగళగిరి పరిధిలో తమకు భూమి ఉందని.. వాస్తవంగా ఉన్నభూమి 1.76 ఎకరాల అయితే 1.40 ఎకరాలుగా తగ్గించి చూపుతున్నారని.. జరిగిన తప్పును సరిచేసి తమ వాస్తవ భూమిని ఆన్ లైన్ లో ఎక్కించాలని విజ్ఞప్తి చేశారు.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 09, మార్చి 2025

## కేసీఆర్‌కు అప్పగిస్తే మూడు రోజుల్లో రైతాంగానికి నీళ్లు అందించి.. చేసి చూపిస్తాం..

- డబ్బులు దోచుకోవడం ఒక్కటే తెలుసు సీఎంకి
- ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు
- ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**తుంగతుర్తి:** నియోజకవర్గంలోని నూతనకల్ మండల కేంద్రంలో ఎండిపోయిన పంట పొలాలకు సంబంధించిన రైతులు సైరెడ్డి వీరారెడ్డి, సబాది మల్లారెడ్డి, సత్తిరెడ్డి, బండారి కృష్ణ రెడ్డి, సబాది రాజేశ్వరి, బద్దం జ్యోతి, ఇమ్మరెడ్డి లింగారెడ్డి, నవీన్ రెడ్డి ల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్య రైతులకు శాపంగా మారింది. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు. రైతులకు నీళ్లు అందించాలనే సోయి కూడా ప్రభుత్వానికి లేదు. రైతుల పంట పొలాలు ఎండిపోతుంటే అధికార పార్టీ నాయకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతంలోని రైతాంగానికి ఎస్సారెస్పీ కాల్వల ద్వారా రెండు పంటలకు నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే.

రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇది.. డబ్బులు దోచుకోవడం ఒక్కటే తెలుసు సీఎంకి. ప్రాజెక్టులాల్లో నీళ్లు ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల అజ్ఞానం వల్ల పొలాలకు నీళ్లు రావడం లేదు. 2014 కంటే ముందు ఉన్న పరిస్థితులు మళ్ళీ వచ్చాయి.

ఇసుక దోపిడీ కొరకు కాళేశ్వరం లిఫ్ట్ లను నడపడం లేదు. గోదావరి నీళ్లు తీసుకుపోతాం అని చంద్రబాబు అంటే కూడా తెలంగాణ సీఎంలో చలనం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాల్వలకు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి.

## వివక్షత లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలి

- మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల, మహానాడు:** మహిళలు సమాజానికి వెన్నుముక లాంటి వారిని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రేపల్లె పట్టణంలోని ఎం.సీ.ఏ హాల్‌లో శనివారం



జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు పొలంపనులు చేసుకునే స్థాయి నుండి కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వివక్షత లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటిలో ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నవంబర్ నుండి 80 లక్షల మంది మహిళలకు 35 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించడానికి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు ఉచితం గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 9వేల కోట్ల రూపాయలతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, బాపట్ల శాసన సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ, నెడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాల రావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖష్ జైన్, రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 'అమరావతి' కాంట్రాక్ట్ ఏజెన్సీలకు ఎల్‌ఓఏలు జారీ

- మంత్రి నారాయణ వెల్లడి

**రాజమహేంద్రవరం, మహానాడు:** తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర పురపాలక, పట్టాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ స్థానిక ఆర్ ఎమ్ సి కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత



మంత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 12 నుంచి 15 వ తేదీ లోపు అమరావతి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో టెండర్లను తెరిచి కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక ప్రక్రియ కి శ్రీకారం చుట్టామని, రెండు రోజుల్లో అథారిటీ అనుమతితో కాంట్రాక్ట్ ఏజెన్సీలకు ఎల్ఓఏలు జారీ చేస్తామని తెలిపారు. 2014 - 19 మధ్య ఖరారు చేసిన డిజైన్ లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ముందుకెళ్ళేందుకు ఏడున్నర నెలలు సమయం పట్టిందన్నారు.

కూటమి అధికారంలోకి వచ్చినా రాజధాని నిర్మాణ పనులు అందుకే ఆలస్యం అయిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి రైతులను గాలికి వదిలేసి మూడుముక్కలాట తో ఇబ్బందులు పెట్టారు. రాజధాని పనులు ప్రారంభం అవుతుంటే ప్రతి పక్ష నేతలకు ఏం చేయాలో అర్థం కావడం లేనీ పరిస్థితి లో ఉన్నారని చెప్పారు.

గోదావరీ పుష్కరాలు సంబంధించి అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత స్థానిక మంత్రులు, ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, సమగ్ర నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మున్సిపాలిటీ పరిధిలో, రుడా పరిధిలో భవనాలు , లే అవుట్ అనుమతులు త్వరిత గతిన జారీచేస్తామన్నారు. 5 అంతస్తుల, 15 మీటర్ల ఎత్తులో నిర్మించే భవనాల ప్లాన్ స్వీయ ధ్రువీకరణ ( సెల్ఫ్ డిక్లరేషన్) ద్వారా అనుమతులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

కలెక్టర్ పి.ప్రశాంతి, స్థానిక శాసన సభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్ , ఇతర అధికారులు హాజరయ్యారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళలకు అన్ని విధాల అండగా ఉన్న పార్టీ టీడీపీ
- మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుంది
- మహిళా సిబ్బందికి వస్త్రాలు పంపిణీ

**మంగళగిరి, మహానాడు:** మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి వారికి అండగా నాడు అన్న ఎన్టీఆర్ ఉంటే... నేడు మహిళలకు సరైన ప్రోత్సాహం ఇచ్చి అన్ని విధాలా పెద్దన్నలా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉన్నారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ల రామయ్య, స్వచ్ఛాంధ్ర



కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ లు మహిళా నాయకుల చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలను గౌరవించే పార్టీ తెలుగు దేశం పార్టీ అని... మహిళలను అన్ని విధాల ప్రోత్సహించి, అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పార్టీ కృషి చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీలో అనేక మంది మహిళా నాయకులను రాజకీయంగా టీడీపీ అధినేత చంద్రబాబు గారు ప్రోత్సహించారన్నారు. అసెంబ్లీ తొలి స్పీకర్ గా మహిళకు స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని... వారిని ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు.

మహిళలకు ఎల్లవేలలా అండగా ఉండే తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో ఉన్న మహిళా సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పాతర్ల రమేష్, సయ్యద్ రఫి, మహిళా నాయకులు కృష్ణవేణి, రాధిక, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు... శక్తి స్వరూపాలు!

- స్త్రీలను అత్యంత గౌరవిస్తూ అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ
- రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు బాధ్యతలు అప్పగించిన పార్టీ బీజేపీ
- మహిళా సాధికారతను చేతల్లో చూపుతున్న మహనీయుడు మోదీ
- 'మహిళా శక్తి' అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా?
- మహిళలకు ప్రతినెలా రూ.2,500లు హామీ ఏమైంది?
- తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయినయ్?
- బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైంది?
- తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులు
- మభ్యపెట్టే పాలకులకు కర్రు కాల్చివాత పెట్టడం తథ్యం
- కాంగ్రెస్ సర్కారుకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరిక



**హైదరాబాద్, మహానాడు:** అమ్మవారి శక్తి స్వరూపాలు... సృష్టికి మూల కారకులు... కుటుంబాన్ని, సమాజాన్ని కంటికి పాపలా కాపాడుతున్న స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. సృష్టిలో ఏమీ ఆశించకుండా పిల్లల ఎదుగుదలకు జీవితాన్నే త్యాగం చేసేది తల్లి మాత్రమే. అక్కాచెల్లెళ్ల రూపంలో, భార్యగా తోడునీడగా నిలిచేది స్త్రీ మూర్తులే...ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మహిళా దినోత్సవం నాడు మాత్రమే మహిళలను పొగిడి... ఆ తరువాత వారిని విస్మరించే పార్టీ బీజేపీ కానేకాదు. స్త్రీలను లక్ష్మీ, సరస్వతి, దుర్గామాతగా పూజించే పార్టీ బీజేపీ. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును ఈ దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన పార్టీ బీజేపీ. ఏ మహిళల చేతిలో డబ్బు ఉందో ఆ కుటుంబం, ఆ దేశం సురక్షితంగా, ప్రగతి పథంలో నడుస్తుందని నమ్మి ఆచరిస్తున్న వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోదీ. మహిళకు ఆర్థిక మంత్రి పగ్గాలు అప్పగించడంతోపాటు కేంద్ర కేబినెట్ లో, ప్రభుత్వ పదవుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించారు.

దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇండ్లను కట్టించి మహిళల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి ఇంటి తాళాలు అప్పగించడంతోపాటు మరో మూడు కోట్ల ఇండ్లను నిర్మించి మహిళలకు అందజేసేందుకు సిద్ధమైన నాయకుడు మోదీ. మహిళల పేరుతో ఎనిమిది కోట్ల కుటుంబాలకు నల్లా కనక్షన్లు, 25 కోట్ల మంది స్త్రీలకు జన్ ధన్ బ్యాంక్ అకౌంట్లు, దాదాపు 25 కోట్ల మంది మహిళలకు 10 లక్షల కోట్ల రూపాయలను ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలిచ్చి నా అక్కాచెల్లెళ్లు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తూ "మహిళా శక్తి"కి అసలైన నిర్వచనం చెబుతూ మహిళా సాధికారత అంటే ఏమిటో చేతల్లో చూపుతున్న మహనీయుడు. దేశంలోని 11 కోట్ల మంది ఉజ్వల కనెక్షన్లు అందించి కట్టెల పొయ్యి బాధ లేకుండా చేసి మహిళల కంట కన్నీరు తుడిచిన మోదీ. బేటీ బచావో -బేటి బచావో, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు.

'మహిళా శక్తి' అంటే మహిళా దినోత్సవం నాడే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పత్రికల్లో, టీవీల్లో పెద్ద ప్రకటనలిస్తూ ప్రచారం చేసుకోవడం కాదు. ఆచరణలో చూపాలి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు ప్రతినెలా రూ.2,500లు ఇస్తామన్నారు. 15 నెలలైనా నయాపైసా ఇయ్యలేదు. ప్రతి మహిళకు తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదు. బడ్జెట్ లో మహిళా సంక్షేమానికి తగిన నిధులు ఖర్చు చేయడం లేదు. మద్యం ఏరులై పారి మహిళల జీవితాలు ఛిద్రమవుతున్నా పట్టించుకోవడం లేదు.

అధికారంలోకి వస్తే బెల్టు షాపులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చేయకుండా మహిళా దినోత్సవం నాడు మాత్రమే 'మహిళలను శక్తి'గా మారుస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు, పెద్ద పెద్ద ప్రకటనలు, హెూర్డింగ్స్, ఫెక్సీలు, సభలు, సమావేశాలు పెడితే నమ్మేదెవరు? రాణిరుద్రమదేవి వారసత్వం పుణికి పుచ్చుకున్న నా తెలంగాణ మహిళలు చైతన్యవంతులు. మాటలతో మభ్యపెట్టే పాలకులకు, పార్టీలకు సమయం రాగానే కర్రు కాల్చివాత పెట్టడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై భారం లేకుండా పనుల పూర్తికి ప్రయత్నం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, మహానాడు:** పార్టీ కార్యకర్తలకు గ్రామస్థాయి నుంచి ఉన్న సమస్యలను వివరించండి. ఈ కార్యక్రమం ద్వారా మీ గ్రామాల్లో, మండలంలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ప్రత్తిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు మండలాల్లోని పలువురు గ్రామస్తులు తమ తమ సమస్యలను వరుసగా విన్నవించు కున్నారని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ప్రత్తిపాడు నియోజక వర్గ కుటుంబ సాధికార సారథుల అవగాహన సదస్సు జరిగింది. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొని, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వీలైనని నిధులు సేకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా పనులు పూర్తి చేయించుకునేలా వరుసగా ప్రయత్నిస్తున్నాం.

కార్యకర్తలు కూడా సమన్వయం చేసుకుంటూ స్థానిక సమస్యలను ఎమ్మెల్యే, మా వద్దకు తీసుకు రాగలిగితే వీలైనంత పరిశీలించి పని




చేసేందుకు కృషి చేస్తాం.

తొలుత ప్రత్తిపాడు నియోజకవర్గ నుంచి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెమ్మసాని అందజేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, వందనాదేవి, వడ్రానం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలందించడంలో మహిళలు ముందంజ

- మంత్రి సత్యకుమార్ యాదవ్



**అమరావతి, మహానాడు:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా, సంప్రదాయ లింగ వివక్షను అధిగమించి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి చోదక శక్తిగా ఎదుగుతున్న 'నారీశక్తి'కి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు. నేటి మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగానూ, కొన్ని విషయాల్లో మెరుగ్గానూ ఉన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఆరోగ్య సేవల్ని అందించడంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ రంగంలో వైద్యసేవల్ని అందించడంలో రాసి పరంగానూ, వాసి పరం గానూ మహిళలు కీలక పాత్ర వహిస్తున్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో మహిళలు సింహభాగం బాధ్యతను పంచుకుంటున్నారు.

వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖలోని మూడు ప్రధాన విభాగాలకు నాయకత్వం వహించడంతో పాటు వారు సంఖ్యాపరంగా వైద్యులు, డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్ఎస్‌లు వంటి జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిలలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు, పారామెడికల్, నర్సింగ్ సేవలు వంటి కొన్ని పదవుల్లో పురుషులతో సమానంగా గానీ , ఎక్కువగా గానీ ఉన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో దాదాపు 50,000 మంది మహిళా వైద్యులు, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఏఎస్‌హెచ్ఏలు భాగస్వాములుగా ఉన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం వరకూ నెలకొని ఉన్న లింగ వివక్షతను అధిగమించి వైద్య విద్యార్థులు, వైద్యుల నియామకంలో మహిళలు పురుషుల కంటే ఎక్కువగా చేరుతున్నారు.

ఈ మార్పు సమాజంలో మారుతున్న మహిళల పాత్రకు అద్దం పడుతోంది, ఇది శుభసూచకం. జనాభాలో దాదాపు 50 శాతం ఉన్న మహిళల సాధికారత కోసం కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభు త్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. సమాజం వేగవంతమైన అభివృద్ధి, పరివర్తనకు వారి సాధికారత చాలా ముఖ్యమైనది కాబట్టి, మహిళలకు తగిన అవకాశం, వనరులలో వాటా అవసరం.

## కొత్త బస్సు ప్రారంభం

**నరసరావుపేట, మహానాడు:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ డిపోలో నరసరావుపేట నుండి గుంటూరు వెళ్ళుటకు నూతనంగా నాన్ స్టాప్ బస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కొబ్బరికాయ కొట్టి పచ్చ జండా ఊపి బస్సును ప్రారంభించి బస్సులో ప్రయాణించారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్టీసీ డీమ్ ఆర్టీసీ సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.



## సెల్‌ఫోన్‌లు చూడడం తగ్గించి, పుస్తకాలు చదవాలి

- ఎంపీ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**విజయవాడ, మహానాడు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అస్మిత్ ఆధ్వర్యంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసన సిటీ లీగ్ 2024-25 విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మీ బహుమతి ప్రదానం చేశారు. మొఘలరాజ్ పురం లోని సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాళాశాలలోని ఇండోర్ స్టేడియంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథిగా కేశినేని జానకి లక్ష్మీ హాజరయ్యారు. గత 33 ఏళ్లుగా పారాయణం చేసే శ్రీ శివ లలిత మండలి అధ్యక్షురాలు చాగర్లపూడి కళావతి, ఉచితంగా కోలాటం శిక్షణ ఇచ్చే అక్కిరాజు వెంకటరమణ, ఎన్టీఆర్ మహిళ పతంజలి యోగా సమతి అధ్యక్షురాలు ఎమ్.వి.కె పద్మజ లను సత్కరించారు.



ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ చిన్నారులు మహిళా సాధికారత పట్ల అవగాహన పెంచుకుని ఇప్పటి నుంచే ఆ దిశగా ప్రయత్నించాలని సూచించారు. సెల్ ఫోన్‌లను అవసరం మేరకు వాడాకోవాలని, పుస్తకాలు ఎక్కువగా చదువుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నపాటి ఉషారాణి, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ గౌరవ అధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణ, అధ్యక్షురాలు రాధిక, సెక్రటరీ ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎమ్.వెంకట రమణ, ప్రొగ్రామ్ డైరెక్టర్ రాజేశ్వరి, ప్రొగ్రామ్ మేనేజర్ డాక్టర్ సుధలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com








విజయవాడలోని నోవోటెల్ హెూటల్‌లో జరిగిన అలీప్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న నారా భువనేశ్వరి

## సీఎం దృష్టికి మాధవరం అన్నదమ్ముల అనారోగ్యం!

- ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు హామీ
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం
- చొరవ తీసుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**మార్కాపురం, మహానాడు:** తాళ్లూరు మండలం, మాధవరం గ్రామానికి చెందిన ఆదిత్య కుమార్, రవి ప్రకాష్ అన్నదమ్ములు. వెన్నుముక కణాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని శనివారం మార్కాపురం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీసుకువెళ్ళారు. ఆ పేద రోగులు గురించి సీఎంకి విడమరిచి చెప్పారు. ఈ అరుదైన వ్యాధికి నివారణ కూడా అంతంత మాత్రమేనని, ప్రత్యామ్నాయాలు కూడా చూస్తున్నామని వందలో ఒకరు ఇద్దరు మాత్రమే ఇలాంటి వ్యాధి వస్తుందని సీఎం అన్నారు. దీనిపై ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన సహాయాన్ని అందజేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం, డాక్టర్ లక్ష్మిలకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

## ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు 27.48 నిధులు కేటాయించాలి

- కేంద్ర మంతిని కోరిన ఏపీ క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:** ఖేలో ఇండియా పథకం ద్వారా పలు ప్రాజెక్టకు క్రీడా మౌలిక సదుపాయాలు కల్పనకోసం నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభ్యర్థించారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం




అందించాలని కేంద్ర మంత్రికి మంత్రి ప్రతిపాదించారు. హైదరాబాద్ లోని కన్హా శాంతివనంలో ఏర్పాటు చేసిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.

కేంద్ర మంత్రి మాంసుఖ్ మండవీయా సారథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చింతన్ శివిర్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందనీ, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరించినట్టు వివరించారు. ఇటీవల విశాఖలో దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ కోసం కేంద్ర ప్రభుత్వం 200 కేటాయించినందుకు కేంద్రమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడాకారులకు, క్రీడా రంగానికి కేంద్ర మంత్రి మాంసుఖ్ మండవీయా సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉండాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడలలో సుపరిపాలన, క్రీడల అభివృద్ధి అండ్ క్రీడా మౌలిక సదుపాయాలు కార్పొరేట్‌లతో భాగస్వామ్యం వంటి అంశాలతో ముందుకు సాగుతుందని తెలిపారు.





అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కాకినాడ జిల్లాలో 26 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు స్కూటీలను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్కూటీ నడిపారు.

## వెంకటాచలంపల్లి నుంచి దొనకొండకు రెండు లైన్ల రహదారి

- డాక్టర్ లక్ష్మి విజ్ఞప్తికి స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు

**దర్శి, మహానాడు:** మార్కాపురం పర్యటనకు శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. ముఖ్యంగా వెంకటా చలం పల్లి టు దొనకొండ రహదారి అవసరమని తెలిపారు. ఈ రోడ్డును సింగల్ లైన్ టు డబల్ లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ఆమె కోరారు. సుమారు 12 కిలోమీటర్లు పొడవున్న ఈ రోడ్డు అభివృద్ధికి 50 కోట్లు నిధులు అవసరం అవుతాయని ప్రాథ



మిక అంచనాలు అధికారులు వేశారని లక్ష్మి సీఎంకి తెలిపారు.

దొనకొండ నుంచి దర్శి మండలాల ను చేరుకునేందుకు ప్రజలకు ఈ రోడ్డు అభివృద్ధి ద్వారా సాధ్యమవుతుందని ఆమె వివరించారు. అంతేకాక విజయవాడ, పొదిలి, వినుకొండ వంటి ప్రధాన పట్టణాలకు చేరుకునేందుకు కూడా ఈ రహదారి అవసరమని ఆమె వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ మేరకు మీడియాకు లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ నింపిన విషానికి విరుగుడు ఏది?

"ఒరే బాబు నిన్ను తీసేస్తా"

–7 సంవత్సరాల కార్తీక్

"తీసేస్తా కాదు ఏసేస్తా అనాలి

– 8 ఏళ్ళ దక్ష

దాదాపు ఏడాది క్రితం ఒక సాయంత్రం మా అపార్ట్మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆడుకుంటున్న పిల్లల సంభాషణ ఇది. వీళ్ళు విద్యావంతులైన సంపన్నుల పిల్లలు. ఆటల్లో తెలుగు పదాలు వెతుక్కునే ఖరీదైన స్కూళ్ళలో చదువుకుంటున్న పిల్లలు. అది కోపమో, ఉడుకుమోతుతనమో తప్ప ద్వేషం తెలియని వయసు. చాలాసార్లు వాళ్లని గమనిస్తు వుంటాను. ఉత్తుత్తి ఆటల్లోనైనా తరచు వాళ్లలో ద్వేష భావనలు దొర్లుతున్నాయి.


పరిసరాల కాలుష్యం లాగా, వైపు కాలుష్యం లాగా, శబ్ద కాలుష్యం లాగా, ఆహారకాలుష్యం లాగా, ఇదికూడా కంటికి కనబడని కాలుష్యం. ఇది ఆలోచనల కాలుష్యం. ద్వేష భావ నలతో ఎదిగే కాలుష్యం. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చాలా తప్పులు చేశారు. వాటన్నిటికంటే ఆలోచనల్లో ద్వేషం నింపటం ఆయన చేసిన మహాపాపం. దీన్ని పట్టుకుని శిక్షించడానికి చట్టాలు లేవు. ప్రజాజీవితాన్ని విశేషంగా ప్రభావితం చేయగల అధికారంలో ఉన్న నాయకుల వ్యక్తిగత సంస్కారాలు ఆయా పౌర సమాజాల్లో సంస్కృతి, నైతికతలకు ప్రత్యక్ష , పరోక్ష వెన్నెముకలౌతాయి.

నాయకులు, సెలబ్రెటీల కన్ఫెషన్స్ లేదా బహిరంగ ఒప్పుకోలు, సమాజాన్ని ఎమోషనల్‌గా కట్టేస్తాయి. ఒక సానుకూల దృక్పథాన్ని మొలిపిస్తాయి.

అప్పటి తెలుగుదేశం పార్టీలో ఆధిపత్య పోరు తొడల్లులైన చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వర రావుల మధ్య కుటుంబ పోరుగా కూడా స్థిరపడింది. పార్టీ తోడల్లుళ్ల మధ్య గ్రూపులుగా చీలిపోయింది. ప్రతి జిల్లాలో పార్టీ పంచాయతీలు పెరిగిపోతుండేవి.

అప్పటి ఆటను చంద్రబాబు తనకు అనుకూలంగా మార్చుకున్నారు. 'ఇది వద్దు అని' దగ్గుబాటి అనుకోకపోతే చంద్రబాబుకి గమ్యం చేరడం కష్టమయ్యేది. తోడల్లుళ్ళ ఎవరిదారిలో వారు ప్రయాణం సాగించి, ఆయా రంగాల్లో విశిష్ట స్థానాలకు చేరుకున్నారు. చేరుకుంటున్నారు. ఇద్దరి మధ్య 30 ఏళ్లుగా మాటలు లేవు. అలాగని స్పర్ధ లేదు. ద్వేషం లేదు. ఎవారి సాధనలో వారు శిఖరాల వైపు ప్రయాణిస్తున్నారు.

దగ్గుబాటి వెంకటేశ్వర రావు రాసిన "ప్రపంచ చరిత్ర" ఆవిష్కరణ సభలో ఆయనే ముందుకి వచ్చి గతాన్ని తీసెయ్యలేము



అంతా మరచిపోతాను అన్న కన్ఫెషన్ ద్వారా తన సంస్కార ఔన్నత్యాన్ని చూపించారు. గాఢమైన ఆలింగనంతో చంద్రబాబు ఏకీభావాన్ని ప్రకటించారు..

ఈ ఇద్దరూ "గతం గతహ" అనుకోవడంలో స్వచ్ఛందమూ, హుందాతనమూ, పెద్దరికమూ, ఒక ప్రశాంతతా మినహా ఏ రాజకీయ ప్రయోజనమూ లేదు. ఏ రాజీ వ్యూహమూ లేదు.

ఇదొక ఫీల్ గుడ్ సన్నివేశం. ఇపుడు వున్న సాంస్కృతిక నైతిక కాలుష్యంలో ఈ సన్నివేశం ఎంతో ఉన్నతంగా, ఉదాత్తంగా కనబడుతోంది.

పగ ప్రతీకారాలతో వ్యవస్థల్ని ఇష్టారాజ్యంగా మార్చేసిన జగన్ నెగెటివ్ మైండ్ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక కాలుష్యం దారుణంగా జరిగిపోయింది. పదవులు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని ఇచ్చి – చంద్రబాబు పరివారాన్ని అసహ్యంగా అసభ్యంగా తిట్టించడానికే జగన్ – నాయకులను పోషించారు. అక్కడికీ ఆక్రోషం తీరక ఒక స్ట్రీట్ మీటింగ్ లో "చంద్రబాబూ నిన్ను నడిరోడ్డుమీద ఉరితీస్తే తప్పేంటి" అని అరిచేశారు.

విధానాలతో విబేధించడం అంటే ఉరితియ్యడమేనా? ఒక ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చే సందేశం ఇదేనా? దీని ప్రభావం సమాజం మీద ఎలా వుంటుంది? పౌరసమాజంలో విషద్వేషాన్ని విరిచేసే చర్యలు మొదలయ్యాయి. కేసులమీద కేసులు, పిటి వారంట్లతో జైళ్ళ మార్పిడులు..ఇది ఉద్యమంగా జరగాలి. చెడ్డ మాట కాదు. చెడ్డ ఆలోచన వస్తేనే పాంట్లు తడిసిపోయేటంతగా



జగన్ నింపిన విషం విరగడైపోవాలి.

నాయకుడి రాజకీయ సాఫల్యవైఫల్యాలు ప్రజల చేతుల్లో వుంటాయి.

ఒక వైపు 30 ఏళ్ళ వైరుధ్యాలను పెద్దరికంతో ఒక కుటుంబం మర్చిపోయి ప్రశాంతతలో పడింది. సరిగ్గా అదే రోజు.. తన చెల్లి అక్రమాలకు తన తల్లి అండగా నిలబడిందని కంపెనీల ట్రిబ్యునల్‌లో జగన్ పిటీషన్ వేశారు. అతని దౌర్భాగ్యానికి జాలికూడా కలగడం లేదు. అసహ్యం వేస్తుంది.

ప్రశాంతత లేని ఏ పనీ సజావుగా సాగదు. వాళ్ళు మండించే జగన్ అండ్ గ్యాంగ్ అడ్డగోలు అబద్దాల వితండ వాదనలను నోరుమూయించే చర్యలు కట్టుదిట్టంగా కఠినంగా వుండాలి. వారిని ఇగ్నోర్ చేయడం వ్యక్తిగత స్థాయిలో పరిష్కారం కావచ్చు. వ్యవస్థాగతంగా అయితే ప్రతి చర్య అనివార్యం! లేకపోతే విద్వంసకారులైన జగన్ గ్యాంగ్ మాటలతోనే చెప్పులో రాయిలాగ, కంట్లో నలుసులాగ చికాకు పెడుతూనే వుంటారు. పనిలో ఏకాగ్రతను కుంగదీస్తారు.

-నాగార్జున

# వివేకా హత్య కేసులో సాక్షుల మరణం అనుమానాస్పదం

- ఖూనీలు చేసి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు
- సొంత ఆస్తులు పెంచుకోవడానికి వైసీపీ నాయకులు ప్రజలను ఇబ్బంది పెట్టారు
- జగ్గంపేటలో గ్రావెల్ కోసం కొట్టుకున్నారు
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తాం
- పవన్ కళ్యాణ్‌గా చొరవతో పల్లె రోడ్లకు మహర్దశ
- పండగలా జనసేన పార్టీ ఆవిర్భావ సభ నిర్వహిద్దాం
- ఊరువాడా కదిలి వచ్చేలా చేద్దాం
- జగ్గంపేటలో ఆవిర్భావ సభ సన్నాహక సమావేశంలో పార్టీ పీఏపీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**జగ్గంపేట:** 'వైసీపీ నాయకులు గత ఐదేళ్లు దుర్మార్గంగా పాలించారు. సొంత ఆస్తులను పెంచుకోవడానికి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న గ్రావెల్ ను ఏ విధంగా దోచుకున్నారో... గ్రావెల్ కోసం శాసనసభ్యులు ఏ విధంగా కొట్టుకున్నారో మనందరం చూశాం. స్థానిక వైసీపీ నాయకులు గ్రావెల్ పై వచ్చిన సంపాదన గురించి ఆలోచించారు తప్ప... యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచన చేయలేద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. శనివారం రాత్రి జగ్గంపేటలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆవిర్భావ సభ విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ కీలకపాత్ర పోషిస్తోంది. మన అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా ఎలా విధులు నిర్వర్తిస్తున్నారో మనం చూశాం. గత ప్రభుత్వ పాలనలో ఎప్పుడైనా పల్లెల్లో పండగ వాతావరణం చూశామా..? పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఈ ఎనిమిది నెలల కాలంలో గ్రామాల్లో 3300 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారు. ఒకే రోజు 13371 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నాయకత్వం అంటే ఆ విధంగా ఉండాలి. ప్రజల పక్షాన బలమైన నిర్ణయం తీసుకోవాలి.

### వివేకా హత్య కేసులో సాక్షుల మరణం అనుమానాస్పదం

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యపై ఒక వైపు విచారణ కొనసాగుతుంటే... మరో వైపు ఆ హత్యకు సంబంధించిన సాక్షులు ఒక్కొక్కరుగా అనుమానాస్పద రీతిలో మరణిస్తున్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తాం. తూర్పుగోదావరి జిల్లాలో ఒక శాసనమండలి సభ్యుడు తన మాజీ డ్రైవర్ ను చంపి డోర్ డెలివరి చేశాడు. ఐదేళ్లు దౌర్జన్యంగా వ్యవహరించిన ఇలాంటి వ్యక్తులు ఇప్పుడు ప్రజాస్వామ్యం, పరిపాలన గురించి మాట్లాడుతున్నారు. జనసేన పార్టీ ఎప్పుడు విలువలతో కూడిన రాజకీయమే చేస్తుంది. అన్నవరంలో వారాహి యాత్ర మొదలైనప్పుడు ప్రజలకు అండగా ఉంటామని మాట ఇచ్చాం. మాటకు కట్టుబడి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిపెడుతున్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నాం. దీపం–2 పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇప్పటి వరకు రూ. 900 కోట్లు ఖర్చు చేసి 96 లక్షల లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని గత ప్రభుత్వం అంటే... వాలంటీర్లు లేకపోయినా కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీనే వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందిస్తోంది.

గత ప్రభుత్వం రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు పెండింగ్ పెడితే ... కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే బకాయిల సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేశాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొన్న 24 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే రూ. 7800 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు చేశాం. రూ. 7752 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమచేశాం.

### మీ అందరి కష్టంతోనే మాకు పదవులు

2014లో జనసేన పార్టీ ప్రస్థానం మొదలైనప్పుడు ఎవరూ పదవుల కోసం ఆలోచన చేయలేదు. ఈ రోజు మంత్రులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులుగా అసెంబ్లీలో కూర్చున్నాం అంటే దానికి ప్రధాన కారణం జన సైనికులు, వీర మహిళలు క్షేత్రస్థాయిలో పడిన కష్టం. మీరు లేనిదే మేము లేము. మీరందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసి మేము గెలిచేలా చేశారు. పార్టీలో నాయకులు ఉన్నా లేకపోయినా జనసేన జెండా పట్టుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశారు.

మీలాంటి జన సైనికులు, వీరమహిళలకు కృతజ్ఞతలు చెప్పడానికే ఈ సభ. పండగ వాతావరణంతో సభను నిర్వహిద్దాం. మన అధినాయకుడు ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురంలో ఈ సభను నిర్వహిస్తున్నాం. ఊరూవాడ అంతా సభకు తరలి వచ్చేలా చూసి సభను జయప్రదం చేద్దామ"న్నారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యేపంతం నానాజీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఛైర్మన్ తుమ్మల బాబు, జగ్గంపేట నియోజకవర్గ ఇంఛార్జి తుమ్మలపల్లి రమేష్, మండపేట నియోజక వర్గ ఇంఛార్జి వేగుళ్ళ లీలాకృష్ణ, ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజక వర్గ సమన్వయకర్తలు అక్కల గాంధీ, పెతకంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రక్షణకు అందుబాటులో 'శక్తి' మొబైల్ యాప్

- హెూం మంత్రి వంగలపూడి అనిత
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసు సిబ్బందితో మమేకమైన హెూంమంత్రి
- మహిళా ఉద్యోగులకు స్వయంగా వడ్డన చేసి, వారితో సహపంక్తి భోజనం చేసిన మంత్రి, ఇతర పోలీసు అధికారులు.
- విధి నిర్వహణలో మహిళా పోలీసులు సాధక, బాధలు అడిగి తెలుసుకున్న మంత్రి.

**విజయనగరం:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులతో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత పోలీసు కార్యా లయ ప్రాంగణంలో మమేకమై, వారితో 'ఇష్టా గోష్టి' నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మహిళా పోలీసు అధికారులు, మహిళ సంరక్షణ పోలీసులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలిపి, వారిలో స్ఫూర్తి నింపారు.

మహిళా పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్నపుడు వారి పిల్లల సంరక్షణను చూసేందుకు ఇంటిలో కుటుంబ సభ్యులు ఎవ్వరూ లేని సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని సంరక్షించేందుకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏదైనా చైల్డ్ కేర్ సెంటరు ప్రారంభిస్తే బాగుంటుందని కోరగా, అందుకు సానుకూలంగా హెూంమంత్రి స్పందించి, త్వరలో ముఖ్యమంత్రితో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రస్తుతం ఇద్దరు పిల్లలను పెంచేందుకు చైల్డ్ కేర్ లీవు మంజూరు చేస్తుండగా, మూడో బిడ్డను పెంచేందుకు కూడా చైల్డ్ కేర్ లీవు వర్తింపజేసేందుకు కృషి చేస్తామన్నారు. పోలీసు ఉద్యోగులకు వీక్లీ ఆఫ్ కూడా అమలు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజల్లో డ్రగ్స్, మహిళల భద్రత పట్ల అవగాహన కల్పించేందుకు వుమన్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ను త్వరలో నెలకొల్పుతామన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, వారు ఏమి చేస్తున్నది, ఎక్కడకు వెళ్ళుతున్నది వంటి విషయాలను వారి తల్లిదండ్రులు గమనించాలన్నారు.

మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని, త్వరలో మొబైల్ ఫోన్లకు 'శక్తి' యాప్ అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేస్తే, వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు, 112కు చేరుతుందని, వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటనా స్థలంకు చేరుకొని, వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.

మహిళా సంరక్షణ పోలీసులు సేవలను సమర్ధవంతంగా వినియోగించేందుకు ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకొంటామని, ఎం.ఎస్.పి.లపై పూర్తి పర్యవేక్షణ పోలీసుశాఖకే అప్పగిస్తామన్నారు. 6వ తరగతి నుండి విద్యార్థులకు నిర్బంధంగా ఎన్.సి.సి లేదా ఎన్.ఎస్.ఎస్ లేదా స్కౌట్స్ శిక్షణ ఇస్తే బాగుంటుందన్న సూచనకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, విద్యాశాఖ



మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు ఇది వర్తింపజేసే విధంగా చర్యలు చేపడతామన్నారు.

అనంతరం, విధి నిర్వహణలో సమర్ధవంతంగా సేవలందిస్తున్న పోలీసుశాఖలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులను మంత్రి సన్మానించి, జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేసారు. అదే విధంగా మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు హెూం మంత్రి బహుమతులు, సర్టిఫికేట్లు అందజేసారు.

మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి అనిత కేక్ కట్ చేసి, మహిళా ఉద్యోగులకు పంచి పెట్టారు. జిల్లా పోలీసుశాఖ మహిళల భద్రతకు ప్రత్యేకంగా రూపొందించిన మహిళ భద్రత లోగోను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం, మహిళా ఉద్యోగులకు మంత్రివర్యులు, జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే అధితి గజపతిరాజు స్వయంగా వడ్డించి, వారితో కలసి, సహ పంక్తి భోజనం చేసారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
08
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 09, మార్చి 2025 ‖




**గుంటూరు:** బీజేపీ కార్యాలయంలో మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లిన నిర్లలా కిశోర్, బీజేపీ అధికార ప్రతినిధి యామినీ శర్మ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, అహల్య నర్సింగ్ హోమ్ డాక్టర్ శనక్కాయల రాజకుమారి, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ, కేంద్ర హిందీ బోర్డు సభ్యురాలు పెద్దింటి జ్ఞాన కళావతి, డ్వాక్రా సంఘాల ఆర్పీ అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం

- విద్యను వ్యాపార దృక్పథంతో చూడొద్దు
- శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలను ప్రారంభించిన మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం:** నేటి యువతకు విలువలతో కూడిన విద్య అవసరమని, జ్ఞాన సముపార్జన ద్వారా జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురంలోని రాజగోపాల్ సెంటర్లో నూతనంగా నిర్మించిన శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలను ఆయన శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురంలో నూతనంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన కళాశాల కరెస్పాండంట్‌లు శ్రీకాంత్, చంద్రకాంత్ లను అభినందించారు. నాణ్యమైన విద్య అందించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. విద్యను వ్యాపార దృక్పథంతో చూడొద్దని, పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఫీజుల్లో రాయితీలు ఇవ్వాలని కోరారు. విద్యకు సంబంధించి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను సామాజిక సేవా కోణంలో చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధన ఉండాలన్నారు. జూనియర్ కళాశాల కరస్పాండెంట్లు శ్రీకాంత్ చంద్రకాంత్ లు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన సిబ్బందిను నియమించి అత్యుత్తమ బోధన అందిస్తామన్నారు. ప్రస్తుతం బైపీసీ, ఎంపీసీ గ్రూపులతో కళాశాల ప్రారంభించామని, త్వరలోనే మరిన్ని గ్రూపులను చేరుస్తామన్నారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని అతి తక్కువ ఫీజులతో కోర్సులు అందిస్తున్నామన్నారు.

అనంతరం ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కళాశాల సిబ్బంది గోవింద్, సుధీర్, రాంబాబు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ద్రాక్షారామ సర్పంచ్ అరుణను కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

## మహిళా హోంగార్డు ఇంటిని సందర్శించిన హోం మంత్రి అనిత

**విజయనగరం:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయనగరం పట్టణం పోలీసు క్వార్టరు నివాసంలో ఉంటున్న సీనియర్ మహిళా హోంగార్డు ప్రమీల ఇంటిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సందర్శించారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ మహిళలు ఎన్నో రంగాల్లో రాణిస్తూ, తమ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మహిళా హోంగార్డు కుటుంబ సభ్యుల యోగ, క్షేమాలు అడిగి తెలుసు



కున్నారు. క్షేత్ర స్థాయిలో మహిళ పోలీసు ఉద్యోగులు, హోంగార్డు జీవన శైలి ఏవిధంగా ఉంటుందని స్వయంగా తెలుసు కొనేందుకు గాను తాను మహిళా హోంగార్డు ప్రమీల ఇంటిని సందర్శించడం జరిగిందన్నారు.

అనంతరం హోంగార్డు ప్రమీలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి చీర, పండ్లను అందజేసారు. హోంగార్డు ఇంటిలో మంత్రి కాఫీ తాగి, ఆమె మనవడితో కాసేపు కుశల ప్రశ్నలు వేసి, హోంగార్డు సర్వీసు, ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు, విధి నిర్వహణలో ఇబ్బందులు అడిగి తెలుసుకొని, వారింటిలో కొంత సమయంను హోం మంత్రి అనిత గడిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఎమ్మెల్యే అధితి విజయలక్ష్మి గజపతి రాజు, అధికారులు పాల్గొన్నారు.



**ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రా నరసింహారెడ్డి, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత హాజరై మహిళా సాధికారతకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.**

# పశ్చిమ గోదావరిలో భారీగా యానాం మద్యం స్వాధీనం

**ఏలూరు:** పశ్చిమ గోదావరి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ మద్యం రవాణాపై భారీ దాడి నిర్వహించి, పెద్ద మొత్తంలో యానం మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి డా. ఆర్.ఎస్. కుమారేశ్వరన్ పర్యవేక్షణలో, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వై. మణికంఠ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఇరగవరం మండలం కంతేరు గ్రామంలో తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీల్లో హ్యుందాయ్ క్రెటా కారు ద్వారా యానాం నుండి అక్రమంగా తరలిస్తున్న 219 మద్యం సీసాలు (209 మద్యం సీసాలు, 10 టిన్ బీర్లు) స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 43.1 లీటర్ల మద్యం విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు 1 లక్షగా అంచనా వేయబడింది. రవాణాలో ఉపయోగించిన కారును సుమారు ?5 లక్షల విలువైనదిగా గుర్తించారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా కొవ్వూరి వెంకట శ్రీనివాస రెడ్డిని



అరెస్టు చేశారు. అతను తాడేపల్లిగూడెం, భీమడోలు, దేవరపల్లి ఎక్సైజ్ స్టేషన్లలో అక్రమ మద్యం రవాణా కేసుల్లో నిందితుడిగా ఉండి పరారీలో ఉన్నాడు. గతంలో గోవా లిక్కర్ సరఫరా కూడా చేసినట్టు సమాచారం. ఇందులో కోనాల వెంకట సత్యనారాయణ రెడ్డి అలియాస్ భరత్ రెడ్డి అలియాస్ చిన్ని సహ నిందితుడిగా గుర్తించగా, యానం మద్యం సరఫరా చేసిన వ్యక్తిగా బాదర్ల ప్రేమ్ కుమార్ ను గుర్తించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని అధికారులు తెలిపారు.

ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, కమిషనర్ నిశాంత్ అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఆదాయ నష్టం జరగకుండా అన్ని అనైతిక కార్యకలాపాలను చట్టం ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా అక్రమ మద్యం రవాణాను అరికట్టడంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ (ఏలూరు) బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్ మార్గదర్శకత్వంలో చేపట్టినట్లు అధికారులు తెలిపారు.


# మగువా.. మగువా.. నీ సహనానికి జోహార్లు

- మహిళాభివృద్ధితోనే సమాజ పురోభివృద్ధి.
- మహిళల భద్రత, గౌరవం, సాధికారత లక్ష్యం.
- రామచంద్రపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌చే పలువురు మహిళలకు ఘన సన్మానం ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళా లోకం
- కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం:** రాష్ట్రంలో మహిళల భద్రత, గౌరవం, సాధికారత లక్ష్యంగా, మహిళా అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన కన్నుల పండుగగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. నారీ లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పని చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్లో మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రూ. 4,332 కోట్లు కేటాయించారన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన విధుల్లో భాగంగా అమరావతిలో ఉండటంతో ఫోన్ ద్వారా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి సుభాష్ సందేశం విన్న మహిళలు పెద్ద ఎత్తున ఆనందంతో కరతాల ధ్వనులు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలకు మదర్ థెరిసా,ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, సరోజినీ నాయుడులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేకుండా సృష్టి లేదని, మహిళలు విద్యతోనే మనుగడ సాధించగలరన్నారు.



తెలుగుదేశం పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, ద్రాక్షరామం సర్పంచ్ అరుణ, పలువురు మహిళా నాయకులు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగములో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవడం సంతోషకరమన్నారు. కుటుంబ వ్యవస్థను సక్రమంగా నడపగలిగిన సత్తా, ఘనత మహిళకే సాధ్యమన్నారు. మహిళకు ఆస్తి హక్కు కల్పించడం ద్వారా పురుషులతో సమాన హోదా కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు.

ఏజీపీ కమల కుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ఆవశ్యకతను, మహిళలు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిను, జాతీయస్థాయిలో గ్రహంబెల్ అవార్డు అందుకున్న ఇంజనీరింగ్ విద్యార్థిని దంగేటి శ్రావ్యను, పట్టణంలో వివిధ పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న మహిళలు, మహిళ ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ నర్స్ సూర్య కుమారి తదితరులను ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం దుస్సాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి



సత్యంను, చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. అయ్యప్పనాయుడు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ శ్రీనివాస్, చంద్రకళ, టిడ్ కో సి ఎల్ టి సి బిందు, పలువురు మహిళా కౌన్సిలర్లు, కూటమి పార్టీ మహిళా నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

### స్వయం సహాయక సంఘాలకు రూ. 3.80 కోట్ల చెక్కుల పంపిణీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 26 స్వయం సహాయక సంఘాలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) స్వయం సహాయక సంఘాలకు విడుదల చేసిన రూ. 3.82 కోట్ల రూపాయల చెక్కును మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా మహిళా సంఘాలకు అందచేశారు. అనంతరం కేకు కోసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రయోజనాల కోసమే ఎంపీల భేటీ

- ఇది పొలిటికల్ మీటింగ్ కాదు
- ఎంపీలకు సమాచారం మొత్తం ఇస్తాం
- కేంద్రం నుంచి నిధులు రాబట్టడమే భేటీ లక్ష్యం
- కేంద్రం నుంచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున బకాయిలు
- ప్రజా భవన్‌లో ఎంపీల సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు, నిధులు దశాబ్దకాలంగా అపరిశుభ్రంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం గా నేను, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పలు వేదికల్లో ప్రధాని మోడీ నుంచి కేంద్ర క్యాబినెట్ మంత్రులందరి దృష్టికి తీసుకువెళ్ళాం. ప్రధానంగా రాష్ట్ర విభజన హామీలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, వరంగల్ టెక్స్టైల్స్ పార్క్, నవోదయ స్కూల్స్ వంటి అనేక అంశాలకు సంబంధించి పలుమార్లు విన్నవించిన లాజికల్ కంక్లూజన్ రాలేదు.

రాష్ట్ర ప్రయోజనాల రీత్యా రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు. రాష్ట్రం లబ్ది పొందడానికి మేము చేస్తున్న చిన్న ప్రయత్నం ఇది

కాంగ్రెస్, మజ్లిస్, టిఆర్ఎస్, బిజెపి లోక్ సభ, రాజ్యసభ సభ్యులను స్వయంగా ఆహ్వానించాను కొన్ని కారణాలవల్ల రావడంలేదని కొద్దిమంది తెలిపారు. తక్కువ సమయం లో సమాచారం ఇచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశం రాజకీయ ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసింది కాదు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడి దశాబ్ద కాలం అయినా కేంద్రం నుంచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున బకాయిలు రావాల్సి ఉన్నది. రాష్ట్ర ఎంపీలంతా కలిస్తేనే వీటిని సాధించేందుకు అవకాశం ఉంటుందని ఈ సమావేశం ఏర్పాటు చేశాం

పార్లమెంట్ సమావేశాలకు వెళ్లే లోపు పార్టీలకు అతీతంగా



ఎంపీలందరికీ అపరిష్కృత అంశాలపై పూర్తి సమాచారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక శాఖ ద్వారా అందజేస్తుంది. భవిష్యత్తులో పార్లమెంటు సమావేశాలకు ముందు, సభ్యులందరికీ మంచి సమయం ఇచ్చి ముందస్తుగా తెలియజేసి ఎంపీల సమావేశం ఏర్పాటు చేస్తాం

పార్లమెంట్ లో ఇతర ఎంపీలు అడిగిన ప్రశ్నలకు అనుబంధ ప్రశ్నలు వేసే అవకాశం ఉంటుంది కాబట్టి మీకు అవసరమైన సమాచారాన్ని అందించి, రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది

రానున్న పార్లమెంటు సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు ముందు. లేదా సమావేశాల మధ్యలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీల ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాం..

# కాషాయం.. కాషాయం.. కాషాయం...

కాషాయం ఈ మట్టి సొంత రంగు. కాషాయం ఈ గడ్డ రంగు. కాషాయం భారతప్రదేశపు రంగు.

అవునా? కాదా? మతి భ్రష్టుపట్టకపోతే, చరిత్ర సరిగ్గా తెలిస్తే , చదవడం అన్నది ఏ కాస్తైనా ఉండి ఉంటే కాషాయం మన రంగు అన్న జ్ఞానం ఉంటుంది. మనం కాషాయం రంగు వాళ్లమే. కాదనుకోవడం ఆత్మవంచన అవుతుంది. కాదనడం నీతిలేనిదవుతుంది.

ఆలోచిద్దాం–

ఇతర రంగులు మన భూభాగంలోకి ఎప్పుడు వచ్చాయి? ఎలా వచ్చాయి? ఎందుకు వచ్చాయి? ఆ ఇతర రంగులు మనలో చొరబడి మనకెంత హానిచేశాయి?

కాషాయం తప్పితే ఇతర ఉన్మాదపు రంగులు లేని మన ప్రదేశంలోకి దశల వారీగా ఇతర రంగులు వచ్చాయి. ఇది చారిత్రిక వాస్తవం. ఆ రంగులు ఎలా వచ్చాయి? చరిత్ర చదివిన ఎవరికైనా తెలిసిన విషయమే. క్రూరత్వంతో వచ్చాయి. మోసంతో వచ్చాయి. వెన్నుపోట్లతో వచ్చాయి. మతోన్మాదంతో వచ్చాయి. మన సంపదను కొల్లగొట్టడం కోసం వచ్చాయి. కొల్లగొట్టాయి. (ఈ విషయాన్ని నిరూపిస్తూ విదేశీ పరిశీలకులు వ్రాసిన 20 పుస్తకాల జాబితా ఇవ్వగలను) ఇదీ చారిత్రిక వాస్తవమే.

వచ్చి మన స్త్రీల మాన, ప్రాణాల్ని కబళించాయి. ఈ గడ్డపై నరమేధం చేశాయి. ఈ నేల నెమ్మదిని నాశనం చేశాయి. ఇక్కడి సంస్కృతిని, స్వస్థతను చెదిపేశాయి. ఈ మట్టి మనుషుల జీవనాల్ని అల్లకల్లోలం చేశాయి. విదేశాల రంగులు ఇంకా, ఇప్పటికీ ఇక్కడి జన జీవితాలకు నిప్పంటిస్తూనే ఉన్నాయి!

కాషాయం ఇతర రంగులలా దురాక్రమణలు చెయ్యలేదు. ఇతరుల సంపదల్ని కొల్లగొట్టలేదు. ఇతర దేశాల స్త్రీల మాన ప్రాణాల్ని హరించలేదు. ఏ ప్రదేశాన్నీ , ఈ ప్రపంచాన్నీ సాంఘికంగా, రాజకీయంగా కలుషితం చెయ్యలేదు.



కాషాయం తన మానాన తన ప్రదేశంలో తానున్నదిబీ అంతే. ఇదీ చారిత్రిక వాస్తవమే. ఈ దేశంలో ఇతర రంగుల్ని పూసుకున్న వాళ్ల చరిత్ర ఏంటి? వాళ్లకు ఆ రంగులు ఎలా వచ్చాయి? గతి మారాక, స్థితి మారాక వాళ్లు వేటే రంగుల్ని పులుముకున్నారు. వీళ్ల మూలాలు ఏంటి? నిజాల్ని వదులుకున్నాక వాళ్లు వేటే రంగుల వాళ్లయ్యారు.

ఈ మట్టి రంగుకు చెందిన వాళ్లు తమ రంగును కాదనుకుని ఇంకేదో రంగు పూసుకుని అబద్ధపు బతుకు బతుకుతున్నారు. కొన్ని వందల ఏళ్లుగా ఈ ప్రదేశంలో ఉంటున్న విదేశాల రంగుల వాళ్లు కూడా తరతరాల వాసం వల్ల పుట్టుకతో ఈ దేశపు రంగులోనే పుట్టిన వాళ్లవుతారు.

అయ్యలారా, అమ్మలారా, కాషాయమూక అని అనడం ఎంత కుసంస్కారం? ఆలోచించండి. మీ మూలాలు ఏవి? ఈ గడ్డపై తరతరాలుగా ఉంటూ చదువు, సంస్కారమూ లేకుండా ఈ గడ్డ రంగును తూలనాడడం సంస్కారమా? సరైనదేనా?


ఇతర రంగులు ఈ భారతానికీ, ప్రపంచానికీ చేసిన కీడు, నష్టం , విధ్వంసం, కలుషితం, మానహాని, ప్రాణహాని కాషాయం చెయ్యలేదు. చారిత్రికస్పృహ ఉన్న ఎవరికైనా ఇది తెలిసిన సత్యమే.

ఈ గడ్డ ఇంకా ముక్కలు కావాలనీ, విదేశీ మతోన్మాదపు రంగులకు కావాల్సిన లబ్ది జరగాలనీ కాషాయాన్ని కాల్చేయాలనుకోవడం సరికాదు. కాషాయాన్ని తూలనాడడమూ సరికాదు. అబద్ధపు బతుకుతో ఎన్నయినా అనచ్చు. వాస్తవాలకు విరుద్ధంగా మీ వికారాన్ని ఇలా ఈ మట్టిపై వాంతి చెయ్యకండి. ఈ మట్టిని విషపూరితం చెయ్యకండి.

కాషాయం ఈ మట్టి రంగు. మా ఈ భారతప్రదేశపు రంగు. మీకు వాస్తవాలు అక్కర్లేక పోవచ్చు. మాకు కావాలి. ఎందుకంటే మేం దేశద్రోహులం కాంబీ మేం సంఘద్వేషుల కాం. మేం ఈ మట్టి పాట పాడుకుంటూంటాం.

విదేశాల రంగుల ఉన్మాదుల్లారా మీ ఉన్మాదంతో, మీ ఉన్మాదపు మేధతో దేశద్రోహులవకండి. ఈ మట్టిని, మమ్మల్ని బాధించకండి.

"భారతం.. ఒక సత్ ప్రదేశం
భారతం.. ఇది ఒక సందేశం"



- రోచిష్మాన్
9444012279

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, మార్చి 2025 ||




# మహిళల ఆర్థిక స్వావలంబనకు
# ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు

మొదటి పేజీ తరువాయి.. ***

ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**యాంకర్ ప్రశ్న: మీ తల్లి గారి విషయంలో మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన సంఘటన ఈ సందర్భంగా పంచుకోగలరా?**

సీఎం సమాధానం: మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లి కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. చంద్రగిరిలో చదువుకోసం నేను 6 కిలో మీటర్లు నడిచి వెళ్లేవాణ్ణి. తెల్లవారుజామునే లేచి వంట చేసేది. ఉదయం ఆరున్నరకల్లా ఆమె మాకు క్యారేజీ కట్టేసేది. బయట పొయ్యిమీద వంట చేయడంతో ఆ పొగకు తల్లి ఇబ్బంది పడటం, ఆమె కంట కన్నీళ్లు రావడం నాకు ఇంకా గుర్తే. . నా తల్లి పడిన కష్టం ఏ తల్లీ పడకూడదని




దీపం పథకం తెచ్చాను. ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. దేశంలో ఎవరికీ ఈ ఆలోచన రాలేదు. దీపం 2 కింద మళ్లీ మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాను.

**సుమతి, బసవన్నపాలెం: ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ఆడపిల్లలు కూడా చదువుకోవాలని సైకిళ్లు ఇచ్చారు. మీ ఆశయం నెరవేరిందని అనుకుంటున్నారా?**

సీఎం సమాధానం: ఆడబిడ్డలంటే బలహీనులు అనే అభిప్రాయం మన సమాజంలో ఉంది. అంతెందుకు పొలంలో కూలి పనులకు వెళ్లినప్పుడు ఆడవారికంటే మగవాళ్లకే ఎక్కువ డబ్బులిస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు సైకిల్ తొక్కలేరని ఇచ్చేవారు కూడా కాదు. మహిళలు తమ శక్తి చూపించాలని, చదువు కొనసాగించాలని 8,9,10 చదివే ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. దాని వల్ల వారు చదువుకున్నాను. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది.

**మెహరున్నీసా, పొదిలి: డ్వాక్రా స్థాపన వెనక మీ లక్ష్యం ఏంటి? లక్షల గ్రూపులు అవుతాయని మీరు ఆనాడే ఎలా ఊహించారు ?**

సీఎం సమాధానం: డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితంలో వెలుగులు తీసుకొచ్చినందుకు, వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసినందుకు నాకు సంతోషంగా ఉంది. సమాజంలో 50 శాతం ఉండే పురుషులు మాత్రమే పనిచేస్తే అభివృద్ధి అసాధ్యం. అలాగే వారు సంపాదించి మీరు ఇంట్లో కూర్చుంటే చులకనగా చూస్తారు. సమాజం పైకి రావాలన్న, మహిళల గౌరవం పెరగాలన్నా ఒక వేదిక ఉండాలనిపించింది. అదే డ్వాక్రా . అప్పట్లో కొందరు మహిళలు తన భర్త కొడుతున్నాడు, అత్తమామలు వేధిస్తున్నారని నా దగ్గర బాధపడేవారు. వారిని ఎలా డీల్ చేయాలో నేను చిట్కాలు చెబుతూ ఉండేవాణ్ణి.

నేడు డ్వాక్రా మహిళల ఆదాయంపైనే కుటుంబం ఆధారపడే పరిస్థితి వచ్చింది. మహిళలను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్తా. గత ఐదేళ్లూ ఏం జరిగింది. మిమ్మల్ని బలవంతంగా బస్సుల్లో సభలకు తరలించారు. మధ్యలో వెళ్లిపోకుండా చుట్టూ గుంటలు తవ్వారు. ఇంత స్వేచ్ఛగా మీరు గడిచిన ఐదేళ్లలో మాట్లాడారా చెప్పండి. మీ శక్తి మేరకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తానని హామీ ఇస్తున్నాను.

**మీనమ్మ, సంతనూతలపాడు: మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంటున్నారు. గ్రామీణ ప్రజలకు వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఆదాయం ఎలా వస్తుంది. అవకాశాలు ఎలా వస్తాయి?**

సీఎం సమాధానం: ప్రపంచంలో పనివేళల్లో మార్పులు వచ్చాయి. ఏ పని కావాలన్నా రోజుకింత, గంటకింత అన్నట్టుగా ఉంది. కరోనా తర్వాత ఇంటి నుంచి పనిచేయడం అలవాటయింది. గ్రామాల నుంచే పనిచేసే విధానానికి కంపెనీలు శ్రీకారం చుట్టారు. ఇళ్లలో ఉండే ఆడవారు ఖాళీ సమయాల్లో పనిచేయడం ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం




కల్పించడం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాం.

గ్రామాల్లో కూడా వర్క్ స్టేషన్లు కూడా పెడతాం. అక్కడ కూడా పనిచేసుకోవచ్చు. నెలలో ఒక పది రోజులు దగ్గరలోని పట్టణాలకు వెళ్లి ఉపాధి శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేస్తాం. కంపెనీలు తీసుకొచ్చే బాధ్యత నాది. ఫిజికల్ గా వెళ్లి పనిచేయాలంటే ఖర్చవుతుంది. అదే మన ఊరిలో పనిచేస్తే ఖర్చు తగ్గుతుంది. వర్క్ ఫ్రమ్ హోం వల్ల తల్లిదండ్రులను చూసుకుంటూ వ్యవసాయం కూడా చేసుకోవచ్చు.

**యాంకర్ ప్రశ్న: ఎక్కువమంది పిల్లలను కనమని మీరు ఈమధ్య పిలుపునిస్తున్నారు. ఈ మెసేజ్ వెనుక కారణం ఏంటి?**

సీఎం సమాధానం: జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం. ఐటీలో పనిచేసే భార్యాభర్తలు ...నో కిడ్స్ ...ఓన్లీ ఎంజాయ్ అంటున్నారు. చైనాలో జనాభా తగ్గిపోతోంది. జపాన్ లోనూ అదే పరిస్థితి. యూరప్ లోనూ తగ్గుతున్నారు. అక్కడ వృద్ధులు ఎక్కువయ్యారు. వారి సంపాదన అనుభవించేందుకు కనీసం వారసులు కూడా లేరు. మన దేశంలో ప్రస్తుతానికి జనాభా బాగానే ఉన్నప్పటికీ 20 ఏళ్ల తర్వాత ఇంకా తగ్గుతుంది. నార్త్ లో జనాభా బాగుంది. మన సౌత్ లో ఒక్కరినే కని సరిపెడుతున్నారు. ఒక్కరినే కనమని ఒకప్పుడు నేను పిలుపునిచ్చాను.

కానీ నేడు ఇద్దరు, ముగ్గురిని కనమంటున్నాను. దేశ, సమాజ మనుగడ కోసమే ఇలా చెప్తున్నాను. ఒకప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అర్హత లేదని చట్టం చేశాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులు అని చట్టం తేవాలి. అందుకే తల్లికి వందనం తెచ్చాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు ఇస్తాము. ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉండేవి.

ఇకపై ఐదారుమందిని కన్నా కూడా ఆరునెలలు ప్రసూతి సెలవులు, ఇతర ప్రయోజనాలు ఇస్తాము. మహిళలు లేకపోతే సృష్టి లేదు. మిమ్మల్ని కోరేది ఒకటే. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా తయారవుతుంది. ప్రతి ఏడాది తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది. నేనేమీ ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూపించండం లేదు. జరిగేపనులే చెప్తున్నాను.





**పరిమళ సుహాసిని, నాగులుప్పలపాడు: ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను ఎలా తయారు చేస్తారు.**

సీఎం సమాధానం: సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే. ఏ వ్యక్తీ పుట్టుకతోనే గొప్పవాడు కాలేడు. నేను చదువుకునే రోజుల్లో ఎమ్మెల్యేని కావాలనుకున్నాను. కష్టపడ్డాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. ఎన్టీఆర్ గారిని కలవడం నా జీవితంలో మలుపు. ఆయన కుమార్తెతో పెళ్లి జరిగింది. రతన్ టాటా అంచెలంచెలుగా ఎదిగి తన కంపెనీని ఏస్థాయికి తీసుకెళ్లారో మనం చూశాం.

రెడ్డీస్ ల్యాబ్ అంజిరెడ్డి, అపోలో ప్రతాప్ రెడ్డి ఇలా ఎందరో స్ఫూర్తి




ప్రదాతలు ఉన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ తెస్తున్నాం. ఏఐని ప్రోత్సహిస్తున్నాం. పెట్టుబడుల్లో మహిళలకు 45 శాతం రాయితీలిస్తాం. ఇంట్లో కూర్చునే డిగ్రీలు చేసే అవకాశం కల్పిస్తాం. పెళ్లి తర్వాత కూడా నాలుగైదు డిగ్రీలు చేసిన ఆడపిల్లలను చూశాను. వాట్సాప్ గవర్నెర్స్ తెచ్చాను. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందే వెసులుబాటు కల్పించాము.

**ప్రశ్న, పూర్ణిమ ఒంగోలు: టెక్నాలజీ గురించి మీరు చెబుతూ ఉంటారు. మహిళలు డబ్బు సంపాదించడంలో టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది**

సీఎం సమాధానం: ఒకప్పుడు నేను సెల్ ఫోన్ అంటే అందరూ నన్ను ఎగతాళి చేశారు. నేడు సెల్ ఫోన్ లేనివారు ఎక్కడా కనిపించరు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువయ్యింది. అయితే ఫోన్ ను సద్వినియోగం చేసుకోవాలి. యూట్యూబ్ లు చూస్తే చెడు అలవాట్లు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీలో టెక్నాలజీ భాగమైంది. ఒకప్పుడు వ్యవసాయంలో తెగుళ్లు వస్తే పురుగులమందు కొట్టేవాళ్లం. కానీ నేడు డ్రోన్ ద్వారా ఎక్కడ తెగులు ఉంటే అక్కడే మందు కొడుతున్నాం. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వరి, గోధుమలు పండించేవారు. ఎరువులు ఎక్కువ వేసి పండించడంతో అక్కడి ప్రజలు కేన్సర్ బారిన పడ్డారు. పంజాబ్ నుంచి కేన్సర్ రోగులతో ప్రతి రోజు ఒక రైలు ఢిల్లీకి వస్తుందంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం తినే తిండిపై శ్రద్ధ పెట్టాలి.

**యాంకర్ భార్గవి: మీ సతీమణి భువనేశ్వరి గారు హెరిటేజ్ , ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవహారాలు చూస్తున్నారు. ఆవిడకు మీరు ఎన్ని మార్కులు వేస్తారు.**

సీఎం సమాధానం: భువనేశ్వరిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. హెరిటేజ్ ద్వారా ఎందరికో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆవిడ దగ్గర సేవలు పొందే వారే మార్కులు వేస్తారు.

**సుజాత, పెదారకట్ల గ్రామం: నేను 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. మా పశ్చిమ ప్రకాశంలో తాగు, సాగు నీటి కోసం ఎంతో కష్టపడుతున్నం. పశువులకు కూడా నీరు అందించలేకపోతున్నాం. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది.**

సీఎం సమాధానం: వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని గత ముఖ్యమంత్రి చెప్పాడు కదమ్మా. 1996లో



వెలిగొండ ప్రాజెక్టు కు ఫౌండేషన్ నేనే వేశా. వాళ్లలా డ్రామాల నీళ్లు కాదు... ప్రాజెక్టు పూర్తిచేసి అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి నీరు అందిస్తాను. నీరు ఒక భద్రత. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాను. గోదావరి నీరు వెలిగొండ ద్వారా మీకు ఇస్తాను. కృష్ణా నీరు కూడా అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను. ప్రాజెక్టు కోసం భూములు పోగొట్టుకున్న వారినీ ఆదుకుంటాను. ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం కరెక్ట్ కాదు. అలగే... ఏది వాస్తవం, ఏది అవాస్తవమో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి.

**యశస్వి, ఎమ్ బీఏ స్టూడెంట్: గతంలో టీవీల్లో బూతులు వినబడేవి. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బూతులు, తిట్లు తగ్గాయి.**



**మహిళల రక్షణకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు సార్ ?**

సీఎం సమాధానం: ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక బూతులు కంట్రోల్ చేశాము. టీవీల్లో, అసెంబ్లీల్లో, సోషల్ మీడియాలో బూతులు లేవు. ఎవరైనా బూతులు మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పవు. సమాజంలో సభ్యత ఉండాలి. మన పిల్లలకు సంస్కారం నేర్పించాలి. బూతులు తిట్టుకుంటే భావితరాలు నాశనమవుతాయి. గత ఐదేళ్లలో గంజాయి రాష్ట్రంలో ఒక పంట అయిపోయింది. ఎక్కడికక్కడ గంజాయి తయారు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు.

గంజాయి, డ్రగ్స్‌కి ఎందరో బానిసలయ్యారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయిని అరికట్టగలుగుతున్నాం. డ్రోన్‌ల ద్వారా గంజాయి పంట పండించే ప్రాంతాలను గుర్తించి కట్టడి చేస్తున్నాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరిరోజు. ఆడబిడ్డల రక్షణ కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి యాప్ తీసుకొచ్చాం. మీరు ఒక్క మెసేజ్ ఇస్తే 7 నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తారు.



**సరళ, ఎంబీబీఎస్ స్టూడెంట్: ముఖ్యమంత్రిగా మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. కానీ మీ ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. మీ ఆరోగ్య రహస్యం ఏంటి సార్ ?**

సీఎం సమాధానం: నేను నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకూ పనిచేస్తాను. యువత కంటే ఎక్కువ దూరదృష్టితో ఆలోచిస్తాను. నేను చేసే పనులతో తెలుగుజాతి బాగుపడాలి అని తపిస్తాను. మంచి పేరు తెచ్చుకోవాలన్నది నా స్వార్థం. మన ఆలోచనలు సరిగా ఉంటే ఆరోగ్యం కూడా సరిగా ఉంటుంది. తప్పుడు ఆలోచనలు ఉంటే తప్పుడు పనులు చేస్తారు. దీని వల్ల టెన్షన్ వస్తుంది.

నేను పడుకున్న రెండు నిమిషాల్లో నిద్రపోతాను. అలారం మోగేదాకా నిద్రలేవను. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 53 రోజులూ 70 దేశాల్లో తెలుగువారు శాంతియుతంగా నిరసన తెలిపారు. వారు చూపిన అభిమానాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఇక ఆరోగ్యం విషయానికి వస్తే నాలుకను కంట్రోల్ చేసుకోకపోతే రోజూ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మందులకు అలవాటైతే బాడీలో తేడాలు వస్తాయి. శరీరానికి కావాల్సింత మాత్రమే తినాలి. స్వీట్స్ తింటే బాగుంటుంది. కానీ షుగర్ వస్తుంది. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుంది.

క్రమం తప్పుకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. సమయానికి భోజనం చేయడం కూడా మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నిద్ర, తిండి, ఆలోచన, పని ఇవి ముఖ్యం. రోజూ నడక అలవాటు చేసుకోవాలి. నేను ఒక రింగ్ పెట్టుకుంటాను. నా బాడీ ఎలా ఉంది, ఎలా నిద్ర పట్టింది, ఎనర్జీ ఉందా లేదా అన్నీ చెబుతుంది. నేను మంచినీళ్లు తాగుతుంటే కొందరు ఎగతాళి చేస్తారు. నా ఆరోగ్యం బాగోక ఇంట్లో రెండు రోజులు పడుకుంటే ఈ రాష్ట్రానికే నష్టం. నాకు ఆరోగ్యం సరిగాలేక సెలవులు తీసుకోవడం ఇంతవరకూ ఎవరూ చూసుండరు.

మన తలసరి ఆదాయం రూ. 2 లక్షల 68 వేలు. దీన్ని 58 లక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రతి ఏడాది ప్రజల ఆదాయం 15 శాతం పెరిగితే అది సాధ్యమే. సంపద, ఆరోగ్యం, ఆనందం మన సిద్ధాంతాలు. నిజం చెప్పాలంటే మీతో మాట్లాడాక నా ఎనర్జీ డబుల్ పెరిగింది.

**రిషిత, బీఎస్సీ‌ష: మార్కాపురంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయండి. డిగ్రీ అయ్యాక పెద్ద చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే పెడితే మా తల్లిదండ్రులకు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే మార్కాపురాన్ని జిల్లా చేయండి.**

సీఎం సమాధానం: తల్లీ...నీకు ఓటు హక్కు లేకపోయినా డిమాండ్ చేస్తున్నావు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మార్కాపురాన్ని జిల్లా చేస్తాను. పీజీ సెంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాను.

**శైలజ, మెప్మా సభ్యురాలు : మాకు రూ. 8 వేలు జీతం వస్తుంది. 25 గ్రూపులకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాం. మాకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకోవాలి.**

సీఎం సమాధానం: గత పాలకులు వెళ్తూ వెళ్తూ రూ. 10 లక్షల కోట్లు అప్పు అప్పగించి పోయారు. ఆ అప్పు, వడ్డీ రెండూకట్టాలి. వడ్డీ కట్టాలి. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. మీ అందరికీ న్యాయం చేస్తాను.

**హెల్త్ ప్రొవైడర్: గత ప్రభుత్వంలో మాకు జీతాలు సరిగా వేయలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మేము ఎంపికయ్యాము. మమ్మల్ని ఆదుకోండి సార్.**

సీఎం సమాధానం: నేను అందరి సమస్యలు పరిష్కరిస్తాను. కొంచెం టైమ్ పడుతుంది. యువత ఆలోచన చేయాలి. రాష్ట్రంపై అప్పుల భారం ఉంది. సంపద పెంచాలి. అవతలివాళ్లలా నేను అబద్ధాలు చెబుతూ బుకాయించడం లేదు. తప్పుకుండా అందరికీ న్యాయం చేస్తాను. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన, సేవలు అందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సన్మానించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

10

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 09, మార్చి 2025 ||




### మహిళా దినోత్సవం సందర్భంగా

# మెగా మదర్ ముచ్చట్లు

మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, అంజనమ్మ, మెగా సిస్టర్స్ విజయ దుర్గా, మాధవి ముచ్చట్లు పెట్టారు. మెగా బంధాన్ని, మహిళా సాధికారితను చాటి చెప్పేలా చిరంజీవి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఈ క్రమంలో అంజనమ్మ తన పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు. పిల్లల్ని క్రమశిక్షణతో పెంచిన తీరు, ఉమ్మడి కుటుంబ విలువల్ని పంచడం గురించి అంజనమ్మ ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఇక అంజనమ్మ గురించి మెగా సిస్టర్స్ విజయ దుర్గ, మాధవి చెప్పిన విషయాలు, ఉమెన్స్ డే సందర్భంగా మెగా మహిళా కుటుంబం చెప్పిన ఆసక్తికర సంగతులు ఏంటో చూద్దాం.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. 'ఉమ్మడి కుటుంబం, ప్రేమ, ఆప్యాయత, ఈ విలువలు అన్నీ కూడా తమకు అమ్మానాన్నల నుంచే సంక్రమించాయి. మా నాన్నకు చాలీ చాలని జీతం వచ్చినా కూడా.. ఆ డబ్బుతోనే మా ఫ్యామిలీని పోషించారు.

అమ్మ సైడ్ ఫ్యామిలీని కూడా చూసుకున్నారు. అమ్మ సైతం మా నాన్న గారి ఫ్యామిలీని ఎంతో చక్కగా చూసుకునేవారు. అలా అప్పటి నుంచే మాకు ఉమ్మడి కుటుంబం, బంధాలు, ఆప్యాయతలు, ప్రేమలు అనేవి తెలిసి వచ్చాయి. అందుకే మేం ఇప్పటికీ కలిసి కట్టుగా ఉంటాం. మేం ప్రేమ, ఆప్యాయతలు, బంధాల విషయంలో అందరి కంటే ధనికులం. ఒక్కో సారి డబ్బు అన్ని సమస్యల్ని తీర్చలేకపోవచ్చు. కానీ ఓ భుజం తోడుగా ఉంటే వచ్చే ధైర్యం, భరోసా వేరేలా ఉంటుంది. మా కుటుంబంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా.. మిగిలిన వారంతా వచ్చి కాపాడుకుంటాం. ఎప్పుడూ అందరూ కలిసి మెలిసి ఉండాలి, ప్రేమతో ఉండాలి అనే మా అమ్మ చిన్నతనం నుంచి నేర్పారు. మా అమ్మ చుట్టూ ఎప్పుడూ ఓ పాజిటివిటీ ఉంటుంది. ఎవరికైనా సరే మా ఫ్యామిలీలో ఏ కష్టం వచ్చినా, కాస్త బాధల్లో ఉన్నా కూడా అమ్మే అందరికీ ధైర్యాన్ని ఇస్తారు. అందరికీ నైతికంగా భరోసానిస్తారు. చిన్నప్పుడు నేను ఎక్కువగా అమ్మతో పాటే ఉండేవాడిని. అమ్మకు సాయంగా అన్ని పనుల్లో తోడుండేవాడిని. నాగబాబు అసలు ఇంట్లో పనులు చేసే వాడు కాదు. ఇక కళ్యాణ్ బాబు అంటే అమ్మకి కాస్త ఎక్కువ ఇష్టం. రాజకీయ నిరసనలు చేసి బాగా కష్టపడుతున్నాడు.. బిడ్డ ఇబ్బంది పడుతున్నాడు అని చెప్పి ఇంటికి వచ్చినప్పుడు రకరకాల వంటకాలు వండి పెడుతుంటారు. కళ్యాణ్ బాబు ఎక్కడున్నాడో ఇంట్లో ఎవ్వరికీ తెలిసినా తెలియకపోయినా అమ్మకి మాత్రం తెలిసిపోతుంది. నా నిర్ణయానికి అమ్మానాన్నలు ఎంతో గౌరవాన్ని ఇస్తుండేవారు.

ఏ నిర్ణయం తీసుకున్నా కాస్త జాగ్రత్తగా ఆలోచించి తీసుకో అని మాత్రమే చెప్పేవారు. అలా పిల్లలకు తల్లిదండ్రులు స్వేచ్ఛ ఇవ్వడం చాలా ప్రధానం. మా అమ్మానాన్నలు నాపై నమ్మకం పెట్టుకున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టు కునేందుకు నేను కూడా చాలా కష్టపడ్డాను. ఈ రోజు ఈ స్థాయికి వచ్చాను. ఈ రోజుకీ మేం ఇలా ఉన్నామంటే మా అమ్మ గారే కారణం'అని అన్నారు.



## గ్రేట్ సినిమా ఎక్స్‌పీరియన్స్ 'కోర్ట్'- నేచరల్‌స్టార్ నాని

నేచరల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ 'కోర్ట్' – స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ ప్రీరిలీజ్ %డ% ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను, శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్, ఇంద్రగంటి మోహన కృష్ణ, దేవకట్టా ఈ వేడుకలో అతిధులుగా పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ...ఇక్కడికి వచ్చిన మా డైరెక్టర్స్ కి థాంక్యూ సో మచ్. ఈ సినిమా గురించి ఒక విషయం బలంగా చెబుతున్నాను. 14న ఈ సినిమాని మీరు మిస్ అవ్వకండి. నా కెరియర్ లో ఎప్పుడూ కూడా దయచేసి సినిమా చూడండి అని అడగలేదు. కానీ ఈ సినిమా కడుగుతున్నాను. దయచేసి ఈ సినిమా చూడండి. 14న థియేటర్ కి వెళ్ళండి. ఇలాంటి మంచి సినిమా మీరు మిస్ అవ్వకూడదని చెబుతున్నాను. మాకేదో సక్సెస్ రావాలని కాదు. తెలుగు ప్రేక్షకులు ఇలాంటి మంచి సినిమాని మిస్ కాకూడదని చెబుతున్నాను. మీ అందరిని బ్రతిమాలుతున్నాను. ఫ్యామిలీతో కలిసి సినిమాకి వెళ్ళండి. గొప్ప సినిమా చూశారానే ఫీలింగ్ తో వస్తారు. ఒకవవేళ 14న కోర్ట్ సినిమాకి వెళ్లి నేను చెప్పిన అంచనాలని మ్యాచ్ కాలేదని అనిపిస్తే...ఇంకో రెండు నెలల్లో రిలీజ్ అవుతున్న నా హిట్ 3ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా చెప్పలేను. 14న థియేటర్ కి వెళ్ళండి. చాలా హ్యాపీగా ఫీలౌతారు. సినిమా చూసినప్పుడు నాకు గొప్ప ఎక్స్ పీరియన్స్ కలిగింది. సినిమా చూసిన తర్వాత మీరే అందరికీ చెబుతారు. టీం అందరికీ కంగ్రాట్స్ అండ్ థాంక్ యూ. తెలుగు సినిమాకి గ్రేట్ కోర్ట్ రూమ్ డ్రామా ఇచ్చారు. మార్చి14న థియేటర్స్ లో కలుద్దాం'అన్నారు.



## 'కర్మ స్థలం' లాంటి కథ నాకూ చేయాలని ఉంది: హీరో ఆకాష్‌పూరి

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో బిగ్ బాస్ ఫేమ్ అర్చన(వేద), మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ క్రమంలో శుక్రవారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను హీరో ఆకాష్ పూరి రిలీజ్ చేశారు. ముఖ్య అతిధులుగా ఆకాష్ పూరితో పాటు మరో హీరో విజయ్ శంకర్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ..." అందరికి నమస్కారం. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా వుంది."కర్మస్థలం" అనే టైటిల్ చాలా చాలా బాగుంది.మోషన్ పోస్టర్ కూడా బాగుంది. చెప్పాలంటే నేను కూడా అమ్మవారి భక్తుడిని. ఇలా అమ్మవారి గురించి సినిమా రావడం సువర్ ఎక్సైటింగ్. ఈ మధ్య హనుమాన్, కార్తికేయ,కాంతారా ఇలాంటి సినిమాలని ఆడియన్స్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. బాగున్న సినిమాలను మన తెలుగు ఆడియన్స్ ఎపుడు ముందుండి ముందుకి తీసుకెళ్తారు. ఈ సినిమాని ని కూడా ముందుకు తీసుకెళ్తారు. ప్రొడ్యూసర్ కి హాట్స్ ఆఫ్ ఇలాంటి యంగ్ డైరెక్టర్స్ కి ఛాన్స్ ఇచ్చినందుకు. నేను కర్మ ని నమ్ముతాను. మనం మంచి చేస్తే మంచి జరుగుతుంది అలానే చెడు చేస్తే చేడు జరుగుతుంది అని నమ్ముతాను.ఇలాంటి కథ చేయాలి అని నాకు వుంది. టీం అందరికి ఆల్ ది బెస్ట్ అన్నారు.




## "23"లో నిజ జీవిత కథని నిజాయితీగా చెప్పాం

**- డైరెక్టర్ రాజ్ ఆర్**

మల్లేశం, 8ఎ.ఎమ్. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్‌లను ప్రారంభించిన మేకర్స్ ఈరోజు టీజర్‌ని లాంచ్ చేశారు. 1991 సుందూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం, 1997 జూబ్లీ హిల్స్ కార్ బాంబు పేలుడు.. ఈ మూడు సామూహిక హత్యల నేపథ్యంలో "23" టీజర్ గ్రిపింగ్ నెరేటివ్ ని ప్రజెంట్ చేసింది. ఇది న్యాయం కోసం పోరాటం, విషాదాల యొక్క భావోద్వేగ, సామాజిక ప్రభావం, చరిత్రను రూపొందించిన హింస యొక్క కఠినమైన వాస్తవాలను అన్వేషిస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు రాజ్ రాచకొండ మాట్లాడుతూ.. మంచి యాక్టర్స్ దొరకడం ఒక అదృష్టం. నాకు మల్లేశం లో అలాంటి మంచి యాక్టర్స్ దొరికారు. ఆ యాక్టర్స్ అందరికీ మంచి బ్రేక్స్ వచ్చాయి. అనన్య, దర్శి, పుష్పలో కేశవ అందరూ చాలా మంచి సినిమాలు చేస్తున్నారు. 23 సినిమాకి కూడా అలాంటి మంచి యాక్టర్స్ దొరికారు. మలయాళీ సినిమాలకు ధీటుగా పెర్ఫామ్ చేసే యాక్టర్స్ దొరకడం నిజంగా అదృష్టం. పవన్, తన్మై సినిమా రిలీజ్ కాకుండా ఎడిట్‌లో చూసే చాలా బిజీ అయ్యారు. ఝాన్సీ గారి కాంట్రిబ్యూషన్ ని మర్చి పోలేను. మల్లేశం కూడా మంచి పాత్ర చేశారు. ఇందులో కూడా చాలా బరువైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో తేజాది చాలా డిఫరెంట్ రోల్. చాలాచక్కగా పెర్ఫార్మ్ చేశాడు. టీజర్‌లో చూపించి నట్లుగా వీళ్ళ క్రైమ్‌తో చనిపోయిన వారు 23 మంది. అందుకే ఈ సినిమాకి ఈ టైటిల్ పెట్టాం. ఈ సినిమా హ్యూమన్ రైట్స్ వైపు వుంటుంది. న్యాయం దొరకని వారి తరపున వుంటుంది. తప్పుని తప్పని తెలుసుకోవడం ఈ సినిమా ఉద్దేశం. ఈ సినిమా హింసకి వ్యతిరేకంగా తీసిన సినిమా. నేను జరిగినదే చూపించాను. బీనా గారు చెప్పిన చాలా విషయాలు ఇందులో చూపించాను. మూడు ఘటనలు జరిగాయి. చాలా మంది చినిపోయారు. అయితే చంపిన వారందరికీ సమానంగా శిక్ష పడిందా లేదా ? అనేది ప్రశ్న. జైలుకి వెళ్ళిన తర్వాత మనిషి పరివర్తనని కూడా సినిమాలో చూపించాం. నేను కనెక్ట్ అయిన కథని చేయాలని భావిస్తాను. ఇప్పటివరకు చేసిన కథలన్నీ అలాంటివే'అన్నారు .

# 'టుక్ టుక్' ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో పాట విడుదల

అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో నేటి మన సినిమాలు హాలీవుడ్ సినిమాలతో పోటీపడుతున్నాయి. ప్రేక్షకులు కంటెంట్‌తో పాటు తమను అబ్బురపరిచే సాంకేతిక పరిజ్ఞానం వైపు కూడా మొగ్గు



చూపుతున్నారు. అందుకే మన దర్శక నిర్మాతలు ఎప్పటికప్పుడూ కొత్త సాంకేతిక పరిజ్ఞానంను మన సినిమాల్లో వాడుతుంటారు. తాజా ఇలాంటి ఓ సరికొత్త ప్రయోగం చేసింది టుక్ టుక్ చిత్ర టీమ్. తొలిసారిగా ఇండియన్ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో సినిమాకు సంబంధించిన ఓ పాటను చిత్రీకరించారు. ఇది ఇండియన్ సినిమాలోనే తొలిసారి. 'ఏలా అల తీపికోరే పూలతోట' అనే కొనసాగే ఈపాట విజులవ్స్ ఏఐ టెక్నాలజీతో ఎంతో అందంగా, స్టనింగ్ విజువల్స్ బ్యూటీఫుల్‌గా జనరేట్ చేశారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ సాహిత్యం అందించిన పాటకు సంగీత దర్శకుడు సంతు ఓంకార్ స్వరాలు అందించారు. ఏఐ ఈ పాటను బ్యూటిఫుల్‌గా పిక్చరైజ్ చేసింది. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దర్శకుడు మాట్లాడుతూ 'ఏ ఐ టెక్నాలజీతో పాటను చిత్రీకరించడం ఎంతో ఆనందంగా ఉంది. తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ ఈ పాటను ఎంజాయ్ చేస్తారు. ఇలాంటి టెక్నాలజీని సినిమాల్లో తొలిసారిగా మా సినిమాకు వాడటం గర్వంగా ఉంది. సినిమా కూడా ఓ న్యూకాన్సెప్ట్‌లో ఉంటుంది. ఫాంటసీతో పాటు కొన్ని మ్యాజికల్ ఎలిమెంట్స్ చిత్రంలో ఉంటాయి. అవి ఆడియన్స్‌కు థ్రిల్‌ను కలిగిస్తాయి. ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న ఈ చిత్రం అందరిని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.



## "త్రీ రోజెస్ " సీజన్ 2 అనౌన్స్ మెంట్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 అనౌన్స్ మెంట్ వీడియో ఈ రోజు వుమెన్స్ డే సందర్భంగా రిలీజ్ చేశారు. త్రీ రోజెస్ సీజన్ 2 అనౌన్స్ మెంట్ వీడియో ఎలా ఉందో చూస్తే' హర్ష, ఈషా రెబ్బా ఓ రెస్టారెంట్ లో భోజనం చేస్తూ మాట్లాడుకుంటుంటారు. మిగిలిన 2 రోజెస్ గురించి హర్ష అడగగా..ఇందు కు పెళ్లయ్యిందని, జాను కబీర్‌తో టూర్స్ అంటూ తిరుగుతోందని ఈషా చెబుతుంది. నువ్వు సింగిల్ గా ఉన్నావు కదా అని హర్ష అడగగా..సింగిల్ కాదు ఇప్పుడు కూడా ఇద్దరున్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144